మనం
ఖమ్మం-కొత్తగూడెం

సోమవారం | 1 | జనవరి | 2018 | పేజీలు : 16

- జిల్లాలో ఘనంగా న్యూ ఇయర్ 2018 వేడుకలు
- విద్యుత్ కాంతులతో జిగేల్ మన్న జిల్లాలు
- వాడవాలా యువత కేరింతలు, టాపాసుల మోత
- కళకళ లాడిన దుకాణ సముదాయాలు
- మందుబాబులతో కిటకిటలాడిన మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు
- అర్థరాత్రి పొద్దుపోయే వరకు రస్తాల్లో వాహనాల రద్దీ



గడిచిన కాలమానికి (2017) వీడ్కోలు పలుకుతూ.. నూతన ఆంగ్ల సంవత్సరానికి ఉమ్మడి జిల్లాల వాసులు ఘనంగా స్వాగతం పలికారు. యువతీయువకులు, చిన్నలు, పెద్దలు ఇలా ప్రతి ఒక్కరు ఆదివారం అర్ధ రాత్రి పొద్దుపోయే (సోమవారం తెల్లవారు ఝూము) వరకు ఉత్తేజపరమైన వాతావరణంలో గడిపారు. ఇల్లు, వీధులు, రహదారులు, వ్యాపార దుకాణ సముదాయాలు, మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు, రిస్టార్టులు

ఇలా ఎక్కడ చూసిన పండుగ వాతావరణం చోటు చేసుకొంది. ఎవరికి వారే సరికొత్త విధానంతో కొత్త ఏడాదికి వెల్కమ్ చెబుతూ సంబురాలు చేసుకున్నారు. కేక్ కట్‌చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. శుభా కాంక్షలు చెప్పుకుంటూ అలైబలై చేసుకున్నారు. రోడ్లపై రైరై అంటూ బైక్‌లపై షికార్లు కొడుతూ యువత ఉత్సాహంగా గడిపారు. హుషారెక్కించే పాటలతో స్టెప్పు లేస్తూ.. జోష్ నింపారు.

మిషన్ భగీరథ
ట్రయల్ రన్ ప్రారంభం

ప్రారంభించిన తుమ్మల నాగేశ్వరరావు




వైరా, డిశంబర్ 31 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకము పనులు పూర్తి చేసి ఆదివారం ట్రయల్ రన్‌ను రాష్ట్ర రోడ్లు భవనాల,శిశు సంక్షేమ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంబించారు. ఈ వైరా రిజర్వాయర్ నుండి 11 మండలాలకు

- మిగతా 2 పేజిలో..



కన్ఫర్మేషన్ లేఖలను
అందజేస్తున్న ఎంపీ పొంగులేటి



- అందరూ ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యం
- ఖమ్మం పార్లమెంటు సభ్యులు పొంగులేటి
- ఇరువురు బాధితులకు ముందస్తు చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు
- కన్ఫర్మేషన్ లేఖలను అందజేసిన శ్రీనివాసరెడ్డి

బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ నిధులు

ఖమ్మం,డిశంబర్ 31 మనం న్యూస్ : రాష్ట్రంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండటమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని, అనారోగ్యంతో బాధపడేవారికి ఆర్థిక చేయూతనివ్వడంలో తెలంగాణ ప్రభుత్వం ముందుంటుందని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లాలోని బోనకల్, పెనుబల్లి మండలాలకు చెందిన ఇరువురు బాధిత కుటుంబ సభ్యులకు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముందస్తు శస్త్ర చికిత్స నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన

మిగతా 2లో..

ఆశల పల్లకిలో కొత్త సంవత్సరం



నిరాశా నిస్పృహలో 2017

ఎన్ని‘‘కల’’ల సంవత్సరంలో ఆశలు తీరేనా

రాజకీయ చదరంగం ఆగేనా

మనం బ్యూరో / భద్రాద్రి కొత్తగూడెం : 2017 సంవత్సరాన్ని వీడి 2018 నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు ఈ నూతన సంవత్సరమైన తాము కన్న కలలు నెరవేరేనా అని ఎన్నో కళ్లతో ఎదురు చూస్తున్నారు. 2017 సంవత్సరంలో చిన్న ,పెద్దా, నిరుద్యోగి, ఉద్యోగి అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నిరాశా నిస్పృహలో కొట్టుమిట్టాడారు. ఈ సంవత్సరంలో రైతులకు సబ్సిడీ విత్తనాలు దొరకక దొరికిన విత్తనాలను నాణ్యత లేకపోగా పండిన అరకొర పంట చేతికి అందక సన్నకారు, చిన్నకారు రైతులు ఈ సంవత్సరం తమ తలరాత ఇంతే అని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్‌భగీరథ, మిషన్ కాకతీయ లాంటి అభివృద్ధి పనులు బడా కాంట్రాక్టర్లు మినహా చిన్న కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులు చేసి గత 2సంవత్సరాల నుండి చేసిన పనులకు ప్రభుత్వం నుండి నిధులు

- మిగతా 2 పేజిలో..

మిషన్ భగీరథ ట్రయల్ రన్ ప్రారంభం

మొదటి పేజితరువాయి

త్రాగునీటిని అందించేందుకు రూ 575 కోట్లుల వ్యయంతో ప్రాజెక్టును పూర్తి చేయటం జరిగింది. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పనులు విజయవంతం పూర్తి చేశారని వచ్చే ఎన్నికల ముందు కంటే ప్రతి ఇంటికి మంచినీరు ఇస్తానని చెప్పి మాను నిలపెట్టుకోవటం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాడిన తరువాత రాష్ట్రం ఎంతో అభివృద్ది పధంలో తీసుకురావటం కోసం కేసిఆర్ ఆహర్షిలు కృషి చేస్తున్నారని ఆన్నారు.అంతేకాకుండా భక్తరామదాస్‌తో కృష్ణా జలాలు ఉమ్మడి జిల్లాలు పరవుళ్ళు తక్కుతున్నాయన్నారు.తోలుత మంత్రి ద్వీచక్రవాహనంపై రిజర్వాయర్ టిఆర్ఎస్ నాయకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు.అయన వెంట వైరా ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్, జెడ్పి చైర్ పర్సన్ గడిపల్లి కవిత, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, వైరా యంపిపి బొంతు సమత, జెడ్పిటీసి సభ్యురాలు బోర్రా ఉమాదేవి, సోమవరం సర్పంచ్ బాణోత్ వాలీ, వనమా విశ్వేశ్వరరావు, మిషన్ భగీరధ అధికారులతోపాటు మండల టిఆర్ఎస్ నాయకలు తన్నీరు నాగేశ్వరరావు, మండలాధ్యక్షులు ఇరుపార్శపు భాస్కర్‌రావు, పాల్గొన్నారు.

కన్ఫర్మేషన్ లేఖలను అందజేస్తున్న ఎంపీ పొంగులేటి

మొదటి పేజితరువాయి

కన్ఫర్మేషన్ లేఖలను ఆదివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ రోగాలను నయం చేసుకునేందుకు మెడల్లోని పుస్తెలను సైతం అమ్ముకునే రోజుల నుండి ప్రభుత్వ సహాయంతో ఎలాంటి అప్పు చేయకుండా శస్త్ర చికిత్సలు చేయించుకునే రోజు రావడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనే సదుద్దేశ్యంతో టీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరికీ ఆర్థిక చేయూతనందిస్తుందన్నారు. ఆసుపత్రిలో సదరు కన్ఫర్మేషన్ లేఖలను అందజేసి నాణ్యమైన వైద్య సదుపాయాలను పొందాలని, ఏమైనా సమస్య ఎదురైతే తనను సంప్రదించాలని బాధిత కుటుంబ సభ్యులకు ఎంపీ సూచించారు. ఈ సందర్భంగా అప్పులు చేసే స్థోమత లేక, రోగం నయంచేయించుకునే పరిస్థితి లేని తమలాంటి వారి కోసం కృషి చేస్తున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కన్ఫర్మేషన్ లేఖలు అందుకున్న వారిలో బోనకల్ మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన జి.పాపిరెడ్డి కుటుంబ సభ్యులు, పెనుబల్లి మండల కేంద్రానికి చెందిన డి.సత్యనారాయణ కుటుంబ సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం వారు హైదరాబాద్‌లో వేర్వేరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ఆడపిల్ల లఘుచిత్రం సీడీ ఆవిష్కరణ



ఖమ్మం డిసెంబర్ 31, మనం న్యూస్ : భువన విజయం తెలుగు సాహిత్య వేదిక ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో ఆది వారం డిఆర్‌డిఏ ఎదురుగా ఉన్న హవేలి డెవలపర్స్ సమావేశ మందిరంలో 'ఆడపిల్ల' లఘు చిత్ర సీడీని ఆవిష్కరించారు. ప్రముఖ కవి లెనిన్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు రెహనాబేగం ఈ సీడీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల వివక్ష చూపుతున్నారని, ఆమెను సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసు కోవాలన్నారు. భవిష్యత్‌లో ఆడపిల్లల సంఖ్య తగ్గిపోయే ప్రమాదముంద న్నారు. ఆడపిల్లల పట్ల ఉండే అపోహలను తల్లిదండ్రులు దూరం చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో భువనవిజయం జాతీయ అధ్యక్షులు వంకాయ లపాటి చంద్రశేఖర్, ప్రముఖ కవి కె.ఆనందాచారి మాట్లాడుతూ ఆడపిల్ల లఘుచిత్రాన్ని తీసిన కొత్తపల్లి ప్రదసాద్, ఫక్రుద్దీన్ హుస్సేన్, మౌలానాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు సాధనాల వేంకటస్వామినా యుడు, వురిమళ్ల సునంద, తాళ్లూరి రాగ, బైరిరెడ్డి రాఘవరెడ్డి, చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కవి సమ్మేళనం

భువన విజయం సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనం అందరినీ అలరించింది. ఈ సమ్మేళనంలో పోతగాని సత్యనారా యణ, ఎడవల్లి శైలజ, సత్యనారాయణ, కృష్ణమూర్తి, శంకర్‌రెడ్డి, రాణాప్రతాప్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రముక కవి పంజాల ఐలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కన్నెగంటి వెంకటయ్య, ఉష, మదీనా సలీం, తేజశ్రీ, సీత్లా నాయక్, కొంపెల్లి రామయ్య, రేళ్ల శ్రీను, గోవింద్, రవీంద్ర, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆశల పల్లకిలో కొత్త సంవత్సరం

మొదటిపేజితరువాయి

విడుదల కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు రూపాయలు వడ్డీలకు చేబదులు తీసుకుని పనులు చేసిన కాంట్రాక్టర్లు బిల్లులు సకాలంలో రాక వడ్డీకి చక్ర వడ్డీ కట్టిన దయనీయ పరిస్దితులు కోకొల్లలుగా ఉన్నాయి. అంతేకాక తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ఉన్నత పదవుల ప్రక్రియకి విలువ ఇస్తున్నారే తప్ప విద్యా, వైద్య, పోలీస్ తదితర శాఖాల్లో నేటికీ పూర్తి స్దాయిలో ఏ ఒక్క నిరుద్యోగి కూడా ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు లేకపోవడం గమనార్హం.

నిరాశా నిస్పృహల్లో 2017

2017 సంవత్సరంలో ప్రతి ఒక్కరూ కూడా చేదు అనుభవాలు ఎదురైయ్యాయి. కష్టపడి చదివిన విద్యార్దులకు కింద స్దాయి పాఠశాలలో పూర్తి స్దాయిలో మార్కులు వచ్చినా ఉత్తమ విద్య కొరకు సుదూర ప్రాంతాల నుండి చదువుకునే విద్యార్దులకు తాము చదివిన చదువు అర్దంకాక సరైన ర్యాంకులు రాక తల్లిదండ్రులకు భయపడి ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తమ పిల్లలు

ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ధృకృధంతో చెమటోడ్చి తమ పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారు. కానీ జల్సాలకు అలవాటు పడిన బడా బాబుల పిల్లలు తమ తోటి విద్యార్దినీ విద్యార్దులను ర్యాగింగ్‌లు, ఈవిటీజింగ్‌లు చేస్తూ నరకయాతనకు గురి చేస్తున్నారు. యువత హంగు ఆర్భాటాలకు వింత వింత పోకడలకు పోయి బైక్ రైడింగ్‌లు, ప్రేమ వ్యవహారాలలో తలలు దూర్చి ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్దులు తమ భవిష్యత్తును మొగ్గలోనే చిదిమేసుకుంటూ తల్లి దండ్రులకు కన్నీరు మిగులుస్తున్నారు. నిరుద్యోగులు కనీసం ఈ సంవత్సరంలోనైనా ఉపాధి దొరుకుతుందా అని ఎదురు చూసి కళ్ళు కాయలు కాసిన సంధర్భాలు జిల్లాలో చోటు చేసుకున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులకు తమ చదువుకు తగ్గ హోదా దొరక్క ఉద్యోగాల్లో పదోన్నతి దొరకక వచ్చే సంవత్సరం ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారు. అటు విద్యార్దులు, ఉద్యోగులు తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ 2017 సం .. నిరాశానిస్పృహలలో ఎదురు నడిచారు.

ఎన్ని''కల''ఈ సంవత్సరంలో ఆశలు తీరేనా

కొత్తగా ఏర్పడిన తెలంగాణా రాష్ట్రంలో లక్షకు పైగా ఉద్యోగాలు ఇస్తామని ఎన్నో హామీలను తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చింది. పోరాడి తెచ్చుకున్న తెలంగాణా, పోరాటంలో వెన్నంటి ఉన్న యువత ఈ హామీలను ఎంతగానో నమ్మింది. కార్యాచరణకు వచ్చే సరికి ఉద్యోగాలు రాకపోవటం ఇచ్చిన నోటిఫికేషన్లు రద్దు అవ్వటం వంటి సంఘటనలు నిరుద్యోగులను ఎంతగానో నిరాశకు గురి చేసింది. ఎన్నికల సంవత్సరం దగ్గర పడటంతో నిరుద్యోగులు ఎన్నో ఆశలతో 2018కి స్వాగతం పలుకుతున్నారు. అదే విధంగా కాంట్రాక్టు పద్దతిలో ఉద్యోగాలో చేరిన వారు పర్మినెంట్ అయితదనే ఆశతో ఉన్నారు. ఇదిలా ఉండగా కొత్త జిల్లా ఏర్పడటంతో మారు మూల ప్రాంత వాసులకు జిల్లా కేంద్రం దగ్గరైందే కానీ సమస్యలు యధాతధంగా ఉన్నాయి. మండల కేంద్రాలలోని కొన్ని కార్యాలయాలను వేరే ప్రాంతాలకు తరలించటంతో చిన్న చిన్న పనులకు సైతం దూరం వెళ్ళవలిసిన పరిస్దితి ఏర్పడుతుంది. కొత్త జిల్లాలు ఏర్పడి చాలా కాలమైనా ఇంత వరకూ అధికారికంగా ఆమోద ముద్ర పడకపోవటంతో అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సరైన వైద్యం అందక తల్లులు మరణించడం వైద్య రంగం పై మచ్చ పడింది. జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో కొంతకాలం కాన్పులు నిలిపివేశారంటే పరిస్దితి ఎంత దయనీయంగా ఉందో అర్దమవుతుంది. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి ఇప్పుడు ఉన్న పడకలకు అదనంగా మరో వంద పడకలు పెంచి బ్రహ్మాండమైన హాస్పిటల్‌ను నిర్మించినప్పటికీ ఇంత వరకూ సేవలందించటంలో ప్రభుత్వం తాత్సారం చేస్తుంది. ప్రారంభోత్సవం సమయంలో ఎన్నో హామీలు ఇచ్చిన నాయకులు అధికారులు దాన్ని మరిచారు. నాలుగు రాష్ట్రాలకు సరిహద్దునే ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ కావటంతో నిత్యం వందల సంఖ్యలో రోగులు హాస్పిటల్‌కు వస్తున్నారు. చాలా సంధర్భాలలో బెడ్లు లేక రోగులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆసుపత్రిలో సేవలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రెవెన్యూ శాఖలో చాలా మంది అధికారుల పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇన్ని ఆరోపణలు వచ్చినా సిబ్బంది పై చర్యలు తీసుకోవటంలో ఉన్నతాధికారులు ఉదాసీనత చూపిస్తున్నారు. దీంతో అవినీతి అధికారులకు రెక్కలు వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు. భూ ప్రక్షాళన లాంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం తీసుకున్నప్పటికీ చాలా మండలాలలో రెగ్యులర్ తాహాశీల్దార్ లేక పోవటం విశేషం.

ఎన్నికలు పూర్తి అయిన తరువాత అభివృద్ది పేరిట కొందరు, స్వలాభం కోసం కొందరు నాయకులు తమ గెలిచిన పార్టీలను వీడి అధికార పార్టీలోకి ఫిరాయించారు. ఎన్నికల సంవత్సరం దగ్గర పడుతుండటంతో పార్టీలలో గుర్తింపు దక్కనివారు మళ్ళీ వేరు వేరు పార్టీల్లో మారడానికి కసరత్తు ప్రారంభిస్తున్నారు. ఎన్నికల నాటికి రాజకీయ చదరంగం ఎలా ఉంటుందో ఎవ్వరికీ అర్దం కావటం లేదు.

జిల్లాలో పోలీసులు తీసుకున్న చర్యలతో నక్సలిజం తగ్గుముఖం పట్టింది. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో పోలీసులు ప్రజలకు చేరువవుతున్నారు.

మారుమూల ప్రాంతాలలోని గిరిజన యువతకు క్రీడా సామాగ్రి పంచుతూ వారికి చేరువయ్యేందుకు కృషి చేస్తున్నారు.

అసాంఘీక కార్యక్రమాల వైపు యువత చూడకుండా ఉండేలా తగు చర్యలు తీసుకుంటున్నారు. కొత్త సంవత్సరంలోనైనా ప్రజలకు విద్యా, ఉపాధి కలుగుతుందని రైతులు నకిలీల బారిన పడకుండా మంచిగా పంటలు పండించుకుని రైతే దేశానికి వెన్నెముక అనే నినాదంకు దగ్గరయ్యేలా ఉండాలని కోరుకుందాం.

సాక్షరభారత్ ఆధ్వర్యంలో

కన్నుల పండువగా నూతన సంవత్సర వేడుకలు



- గతించిన ఏడాదికి ఘనంగా వీడ్కోలు
- నూతన సంవత్సరానికి ఘన స్వాగతం
- కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేసిన సాక్షరభారత్
- కోఆర్డినేటర్లు సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ చిలుముల రమేష్





కామేపల్లి డిసెంబర్31,మనం న్యూస్ : కామేపల్లి సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఆదివారం కన్నుల పండుగగా నూతన సంవత్సర వేడుకలను కామేపల్లి మండల సాక్షరభారత్ కోఆర్డినేటర్ చిలుముల రమేష్ సారధ్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి జెడ్పిటిసి మేకల మల్లిబాబుయాదవ్,ఎంపిపి మాళోత్ సరిరాంనాయక్,తాహశీల్దార్ టి.వేణుగోపాల్,ఎంపిడివో పి.విజయ, ఎంఇవోలను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కామేపల్లి జెడ్పిటిసి మేకల మల్లిబాబుయాదవ్,ఎంపిపి మాళోత్ సరిరాంనాయక్‌లు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరు సుఖశాంతులతో జీవించాలని,అష్టఐశ్వర్యాలతో ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలిపారు. గతించిన ఏడాదికి ఘనంగా వీడ్కోలు పలుకుతూ నూతన సంత్సరానికి ఘన స్వాగతం పలికారు.సిఎం కెసిఆర్ హయంలోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందిందని వారు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పధకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఇజిఎస్ ఎపివో బి.కోటేశ్వరావు,ఇవోఆర్‌డి పి.ఉమా కుమారి, పంచాయితీ కార్యదర్శులు రాయల కరుణాకర్,మౌనిక,యాకలక్ష్మీ,కోఆర్డినేటర్ల రాష్ట్ర కమిటి సభ్యురాలు సిహెచ్.అంజలి, భట్టు ఇరానీ,యు.ఉమదేవి,భూక్యా శ్రీను,భూక్యా శంకర్‌నాయక్,షేక్ తాజా, ఎ.శివ,ఇ.భీమా, మోహన్‌రావు,శ్రీరాములు,విజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ విద్యావేత్త టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ కుమార్తె ఓణీల వేడుక



ఓణీల వేడుకల్లో పాల్గొని శ్రావ్యను దీవిస్తున్న ఎంపీ పొంగులేటి

సత్తుపల్లి డిసెంబర్ 31 మనం న్యూస్(రూరల్);

సత్తుపల్లి టాలెంట్ స్కూ ల్ ప్రిన్సిపాల్ ప్రముక విద్యావేత్త పులి శ్రీనివాసరావు కుమార్తె ఓణీల వేడుక ఆదివారం వియం బంజర సప్తపది ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, ఖమ్మం ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దిశా కమిటి జిల్లా సభ్యులు మట్టా ధయానంద్ విజ యకుమార్,తహశీల్దార్ దొడ్డా పుల్ల య్య, తదితరులు హజరై శ్రావ్యను దీవిం చారు.

ప్రాణం తీసిన మద్యం మత్తు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన దృశ్యం

మధిర, డిసెంబర్ 31, మనం న్యూస్ : మద్యం మత్తులో టూవీలర్‌పై స్పీడ్‌గా వెలుతూ ఆటోడీ కొట్టడంతో శ్రీను (34) మృతి చెందగా బోనాల భాస్కర్ తీవ్ర గాయాలు అయిన సంఘటన మధిర పట్టణంలోని ఆర్‌ఓబి పై ఆదివారం చోటుచేసుకుంది. కొత్తగూడెంలో పెయింటింగ్ వర్క్ చేసుకుంటున్న బోనాల భాస్కర్, మధిరలో కార్పెంటర్ పనిచేసుకుంటున్న తన మిత్రుడు శ్రీను వద్దకు ఆదివారం వచ్చాడు. ఇద్దరు కలసి సాయంత్రం నాలుగు గంటల సమయంలో టూవీల్‌పై అతి వేగంగా వైరా రోడ్డు వైపు నుండి బ్రిడ్జి మీదగా విజయవాడ రోడ్డువైపు వస్తుండగా బ్రిడ్జి పైన టాటా ఏసి గూడ్స్ వాహానాన్ని ఢీకొట్టి ఇద్దరూ రోడ్డుపై పడ్డారు. దీంతో శ్రీను రోడ్డుకు బలంగా గుద్దుకోవడం తో తలలోని మెదడు బయటకు వచ్చి అక్కడికక్కడే మృతిచెం దాడు. కృష్ణా జిల్లా నందిగామ పట్టణానికి చెందిన శ్రీను గత కొంతకాలంగా మధిరలోని రూరల్ పోలిస్ స్టేషన్ ప్రక్కన ఒక దూగోడ మిషన్ వద్ద కార్పెంటర్‌గా పనిచే స్తున్నాడు. బోనాల భాస్కర్ కాలు విరిగి బొమిక బయటకు వచ్చిం ది. దీంతో అతన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి ప్రాధమిక చికిత్స చేసి మెరు గైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. మధిర టౌన్ పోలీస్‌లు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

పలు చర్చిలలో స్వీట్లు పంపిణీ చేసిన మామనూరి రామకృష్ణ

వేంసూరు , డిసెంబర్ 31, మనం న్యూస్ః మండల పరిధి లోని జయలక్ష్మిపురం గ్రామం లోని పలు చర్చిలలో మామునూరి రామకృష్ణ ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు తూ కేక్ లు పంపిణీ చేశారు. అ నం త రం వచ్చే ఏడాది కూడా



కేక్ కట్ చేస్తున్న మామునూరి రామకృష్ణ

శుభాలు కలగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో సుఖశాంతులతో జీవించాలని, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పలు చర్చీల పాస్టర్లు ముళ్లపాటి నీరిక్షణరావు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో సామేలు, చిన్న జమలయ్య, శ్రీను, వెంకటకృష్ణ, మాధవరా వు, రాజారమేష్, రావూరి పుల్లయ్య, నకిరకంటి, వేల్పుల , తేనేటి , ఇడుపలపాటి బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి నెలంతా జనంతోనే

ప్రజా సమస్యల పరిష్కారానికి,
ప్రత్యామ్నాయ రాజకీయాలు
టిమాస్‌తోనే సాధ్యం
టిమాస్ జిల్లా వర్క్‌షాప్‌లో పలువురు వక్తలు



హజరైన కార్యకర్తలు



మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్‌రావు

ఖమ్మం, డిసెంబర్ 31, మనం న్యూస్ : ప్రత్యామ్నాయ రాజకీయ విధానాలు టిమాస్‌తోనే సాధ్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి జనవరి నెలంతా ప్రజా క్షేత్రంలో జనంతోనే వుం డాలని టిమాస్ రాష్ట్ర నాయకులు పోతినేని సుద ర్శన్‌రావు, బి.హైమావతి, పలువురు సామాజిక, ప్రజా సంఘాల జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక మంచికంటి భవన్‌లో ఆదివారం టిమాస్ జిల్లా వర్క్‌షాప్ టిమాస్ జిల్లా చైర్మన్ డి.జ్యులిత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎన్నో ఆశలతో, ఆకాంక్షలతో అనేక మంది అమరుల ప్రాణ త్యాగాలతో ఏర్పడిందని, అలాంటి తెలంగాణలో ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వే ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బిసి, ఎంబిసి, మైనార్టీ, అగ్రకుల పేదలు 93 శాతం వున్నారని, కానీ మెజార్టీ ప్రజానికానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు మాత్రం నెరవేర్చడం లేదని అన్నారు. తెలంగాణలో 91 శాతం, 2 శాతం మంది అగ్రకుల పేద ప్రజలు అభివృద్ధి చెందేలా సామాజిక నిర్మాణం జరగలేదన్నారు. సామాజిక తెలంగాణ నిర్మాణం జరగ కుండా బంగారు తెలంగాణ నిర్మాణం సాధ్యం కాదన్నారు. రాష్ట్రంలో టిమాస్ ఏర్పడకముందు కెసిఆర్ అణగారిన వర్గాలను పట్టించుకోలేదని, వారి సంక్షేమాన్ని వదిలేసి కమీషన్‌లు వచ్చే పథకాలకు ప్రాధాన్యత ఇచ్చాడని, టిమాస్ సామా జిక ఎజెండా ఎత్తుకున్న తరువాతనే కెసిఆర్ అన్ని కులాల సంక్షేమం గురించి మాట్లాడుతున్నారని వారు విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో దళిత పరిశోధక విద్యార్థి వేముల రోహిత్ చనిపోతే జాతీయ స్థాయిలో ఇతర రాష్ట్రాల మంత్రులు, ముఖ్యమంత్రులు, జాతీయ స్థాయి నాయకులు స్పందించినా, కనీసం కెసిఆర్ యునివర్సిటీని సందర్శించడం కానీ, వారి కుటుంబానికి మద్దతు తెలపడం కానీ చేయలేదన్నారు. దీనిని బట్టే కెసిఆర్ ఒక దళిత వ్యతిరేకని అర్ధమవుతుందని అన్నారు. తన స్వంత నియోజకవర్గంలో నేరళ్ళ గ్రామంలో ఇసుక లారీల రవాణ వల్ల తమకు ఇబ్బంది కలుగుతుందని లారీలను అడ్డుకున్నందుకు పోలీసులతో దళితులను నిర్బంధించి, వారిపై అమానుషంగా లాఠీలతో అత్యంత కఠినంగా కొట్టించి, నిరంకుశంగా ప్రభుత్వం వ్యవహరించిందని, దీన్ని ప్రశ్నిస్తే దళితులని నుదిపై ఏమైనా రాసుందాఅని అహంకారంతో కెసిఆర్ వ్యవహరించాడని, వారు అన్నారు. యాదాద్రి జిల్లాలో స్వాతి, నరేష్‌లు కులాంతర వివాహం చేసుకున్న తరువాత నరేష్‌ను అత్యంత కిరాతకంగా చంపినా దానిని ప్రభుత్వం పట్టించుకోలేదని, టిమాస్ స్పందించిన తరువాతనే ప్రభుత్వంలో కదలిక వచ్చిందన్నారు. జనాభాలో అత్యధిక శాతం వున్న బిసి వర్గాలకు వారి అభివృద్ధికి బిసి సబ్‌ప్లాన్‌ను ఏర్పరిచి, నిధులు కేటాయించమని అడుగుతున్నాసరే, కాలయాపన చేస్తూ, వారి అభివృద్ధిని నిరోదిస్తున్నారని వార న్నారు. మైనార్టీ వర్గాలకు, ఎంబిసి కులాలకు బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించి, జనాభా నిష్పత్తి ప్రకారం వారికి నిధులు కేటాయిం చాలని, సంచార జాతుల కోసం ప్రత్యేక ప్రణాళిక తెలంగాణలో ఏర్పాటు చేయాలని, వారికి ప్రభుత్వం వైపు నుండి అందాల్సిన పథకాలు అందించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి కోటాలో ఎ.బిసి అమలు చేయాలని గీతా, చేనేత, మత్స్య, రజక, నాయిబ్రాహ్మణ, వడ్డెర, కుమ్మరి, మేదరి తదితర వృత్తిదారుల కులాల వారికి ఉపాధి, ఉత్పత్తులకు ప్రత్యేక మార్కెట్ సౌకర్యాలు కల్పించాలన్నారు. జి.నెం.1235 ప్రకారం ప్రతి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ తదితరులు స్మశాన వాటికలు కేటాయించి, స్మశాన వాటికలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, స్కీమ్ వర్కర్స్‌ని రెగ్యులరైజ్ చేసి, కార్మికుల కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఈ డిమాండ్స్ సాధనకై కలిసొచ్చే సామాజిక శక్తులతో, ప్రజా సంఘాలతో టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెసేతర పార్టీలతో తెలంగాణాలో ఒక ప్రత్యామ్నాయ ఫ్రంట్‌ను టిమాస్ ఏర్పాటు చేస్తుందని, అందుకే జనవరి నెలంతా ప్రజా క్షేత్రంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పెద్ద ఎత్తున ఉద్యమాలకు రూపకల్పన చేస్తున్నట్లు, ఈ ఉద్యమాల్లో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ వర్క్‌షాప్‌లో టిమాస్ జిల్లా కన్వీనర్ యర్రా శ్రీకాంత్, టిమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బివి.రాఘవులు, గుడేటి వీరభద్రం, ముక్తి భాస్కర్‌రావు, సుంకర శ్రీనివాసరావు, కత్తి నెహ్రూ, లిక్కి కృష్ణారావు, దామోదర్‌రావు, ఎండి.యాకూబ్, ఆకుల గాంధీ, లింగాల రవికుమార్, పసుపులేటి యాకయ్య, పెద్దపాక నాగభూషణం, వై.వినయ్‌కుమార్, మనోహర్, శ్రీనివాసరావు, ఉపేందర్, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, బత్తుల లెనిన్, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చలకూర వెంకటేశ్వర్లు, మేదావుల ఫోరం జిల్లా కన్వీనర్ టి.ఎల్.నర్సయ్య, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు బోడపట్ల కృష్ణయ్య, మెరుగు సత్యనారాయణ, అన్ని మండలాల టిమాస్ చైర్మన్‌లు, కన్వీనర్లు, సామాజిక, ప్రజా సంఘాల నాయ కులు పాల్గొన్నారు.

నాసిరకంగా మిషన్ కాకతీయ పనులు

- ఆరు నెలల్లోనే మరమ్మతులు.....ఆయకట్టు రైతులకు కన్నీళ్ళు

దమ్మపేట డిశంబర్ 31, మనం న్యూస్ : తెలంగాణా ప్రభుత్వం అభివృద్ధి సాదించామని చెప్పుకోవడంలో తప్ప ఆచరణలో మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. మిషన్ కాకతీయ పనులకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రైతాంగానికి మేలు చేయాలనే ఆలోచన లో చిత్తశుద్ధి లేదు. నిధులు ఐతే మంజూరి చేస్తున్నారు గానీ వాటి ని సద్వినియోగం చేయడం లో ప్రభుత్వం విఫలం అయిందని విమర్శలు వస్తున్నాయి. ఇందుకు నిదర్శనం .... దమ్మపేట మండల పరిధిలోని ముద్దులగూడెం లో పెద్ద చెరువు (ఊరచెరువు) కు గత సంవత్సరం లో మిషన్ కాకతీయ పథకం లో అభివృద్ధి పనులను లక్షలు ఖర్చు చేసి చేశారు. సవ్యంగా ఆ పనులు జరగలేదని ఆయకట్టు దారులు ఆరోపణలు చేస్తున్నారు. చెరువు అలుగు ఎత్తు పెంచకుండా ఉన్నదానికంటే తక్కువగా నిర్మాణం సాగించారు. దానిలో కూడా క్రింద కాంక్రీట్ తో బెడ్ వేసి అలుగు నిర్మాణం చేయాలి. కానీ అలాగ చేయలేదని విమర్శలు వస్తున్నాయి. చేసిన పనికూడా నామ మాత్రంగా నాసిరకం ఇసుక, సిమెంట్ ను వాడటం వలన అది ఆరు నెలలు గడవకముందే బీటలు వారి నీరు కారుతుందని ఆయకట్టు దారులు వాపోతున్నారు. అంతేగాక తూ మును చాలా పకడ్బందీగా నిర్మించాల్సి ఉంది. కానీ అక్కడ కూడా కక్కుర్తి పడటంతో పగిలి పోయి తూము అంతా బయటకు వచ్చింది. దీనితో రైతులు ఒక రబ్బరు సహాయంతో రాళ్ళకు గట్టిగా బిగించి పను లు చేసు కుం టు న్నా రు. మిగతాది చెరువు పూడిక విషయం గమనిస్తే పూడిక లోతుగా తీయ కుండానే పైపైనే ఆర్బాటంగా పనులు చేసినట్లు రైతులు ఆరో పిస్తున్నారు. కా వాలంటే వారి ఆరోపణలో వాస్తవం లేక పోతే సంబందిత శాఖాదికారులు వచ్చి పర్యవేక్షణ చేయాలని కోరుతున్నారు. ఊరచెరువు క్రింద షుమారుగా 400 ఎకరాలు ఆయకట్టు ఉందని, చుక్కనీరు కూడా సవ్యంగా పొలంలోకి రాకుండా వృధాగా ప్రక్కదారిలో పోతున్నాయని రైతులు ఆవేధన చెందారు. ఈ విషయమై ఇరిగేషన్ జెఇ కృష్ణ ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు.



నేడు కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ప్రారంభం





వేంసూరు
, డిసెంబర్ 31, మనం న్యూస్ః నేడు కాంగ్రెస పార్టీ కార్యాలయం ప్రారంభమవుతున్నదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగూల్‌మీరా ఆదివారం తెలిపారు. ముందుగా నూతన సంవత్సరర శుభాకాంక్షలు తెలుపుతూ సమాజంలోని అన్ని వర్గాలు సుఖ సంతోషాలతోజీవించాలని, అనుకున్న లక్షా ్యలన్ని చేరుకోవాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వేంసూరులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ విచ్చేయుచున్నారన్నారు. కావున పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన తెలిపారు.


సుశీల బీఈడీ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు



సుశీల బీఈడీ కళాశాలలో కేక్ చేస్తున్న కరివేద వెంకటేశ్వరరావు

మధిర, డిసెంబర్ 31,మనం న్యూస్ : మండల పరిదిలోని కృష్ణాపురం గ్రామంలో ఎన్న సుశీల బిఇడి కళాశాలలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుశీల విద్యా సంస్థల అధినేత కరివేద వెంకటేశ్వరరావు కేక్ కట్‌చేసి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నూతన సంవత్సరంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించే దిశగా ప్రణాళికలు వేసుకొని ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులుగా తమ జీవితాన్ని ప్రారంభించి విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను బోధిస్తూ వారిని ఉన్నతులు తీర్చిదిద్దాలని కోరారు. ఉపాధ్యాయులే దేశానికి ఉత్తములను అందించే శక్తి ఉందని, ఉపాధ్యాయులుగా ఉన్నతంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దారెల్లి అశోక్, అధ్యాపకులు ఆర్. శ్రీనివాసరావు, యం.విజయలక్ష్మి, జి. వెంకటముత్తయ్య, వై. రవి, జె. బాబురావు, చటారి రవికుమార్, జె. మోహన్‌రావు, సూపరింటెండెంట్ సాదినేని పూర్ణచంద్రరావు, సిబ్బంది పాల్గొ న్నారు.

టూవిలర్ మెకానిక్ యూనియన్ సమావేశం



సత్తుపల్లి డిసెంబర్ 31 మనం న్యూస్ (రూరల్);పట్టణ పరిదిలోని సిద్దా్దరం రోడ్డులో గల టాలెంట్ స్కూల్‌లో ఆధివారం జరిగిన మెకానిక్ యూనియన్ సమా వేశం లో టూ విలర్ మెకా నిక్‌లు పాల్గొన్నారు ఈ కార్యక్రమాని మెకానిక్ యూనియన్ గౌరవ అద్యక్షులు హకీం,మరియు యూనియన్ అద్యక్షులు క్రిష్ణారెడ్డిలు నిర్వహించినారు ఈ సమావేశంలో ముందుగా శనివారం ఖమ్మంలో జరిగిన జిల్లా యూనియన్‌లో సత్తుపల్లి పట్టణ మొకానిక్ అయిన ప్రసాద్ మేస్రిని జిల్లా కార్యవర్గంలో కార్యదర్శిగా ఎన్నుకోవటంతో సత్తుపల్లి మరియు వివిద పట్టణాల మెకానిక్‌లు ప్రసాద్ మేస్త్రికి అభినందనలు తెలియజేసారు అనంతరం యూనియన్ అద్యక్షుడు క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యూనియన్‌లో సభ్యత్వం కలిగి ఉండాలని అధేవిధంగా మార్చి నెలలో యూనియన్ అన్‌లైన్ రిజిస్ట్రేషన్ అవుతున్నదని కావునా ప్రతి ఒక మెకానిక్ ఆదార్ కార్గు జిరాక్స్ మరియు ఒక ఫోటో యూనియన్ వారికి అందించాలని ప్రతి నెల యూనియన్ అద్వర్యంలో జరిగే సమావేశాలకు మెకానిక్ సోదరులంతా తప్పకుండా హజరవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మెకానిక్ యూనియన్ ఉపాద్యక్షులు అజార్,కార్యదర్శి వాహిద్,కార్యదర్శి విరాస్వామి,తాళ్ళూరి భాస్కర్, బాజి,గౌస్, సుబాని ,శ్రీకాంత్.రవికు మార్,మురళి, సత్యం,షం షేర్,అబ్దు లా, నాని,మురళి,తదితరులు పాల్గోన్నారు.

ఘనంగా మొక్క పోచమ్మ జాతర



పోచమ్మ తల్లికి పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు



బోనాలతో వెళ్తున్న ప్రజలు



పోటెత్తిన జనాలు

తల్లాడ డిసెంబర్ 31 మనం న్యూస్: మండల పరిధిలోని గోపాలపేట పంచాయితీలో నరసింహారావుపేట గ్రామంలో స్పైకా ఇండస్ట్రీయల్ పార్క్ వద్ద ఇటీవల కాలంలో నడిరోడ్డుపై మొక్క పోచమ్మ (పుట్టగొడుగల రూపంలో)వెలవడం జరిగింది.దీనిని గమనించిన గ్రామస్థులు అవి పుట్ట గోడుగులు కావని అది పోచమ్మ తల్లి అని పూజారి చేత తెలుసుకోని పూజలు ప్రారంభించారు.దీంతో గ్రామస్తులు నడిరోడ్డుపై పోచమ్మ తల్లి వెలియడంతో గ్రామస్తులు అందరూ జాతర లాగా వచ్చి గ్రామ పెద్దల సమక్షంలో గుడిని నిర్మింస్థామని నిశ్చయించారు. ఈ పోచమ్మ తల్లికి బోనాల తో జాతరను గ్రామస్తుల అధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వ హించా రు.గ్రామంలోని మహిళలు,బోనాలతో అమ్మవారికి పసుపు, కుంకు మలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం నుండి తల్లాడ మండలంలో పాటు ఏన్కూర్,జూలూరుపాడు గ్రామాల నుండి భారీ స్థాయిలో ప్రజలు జాతరకు హాజరయ్యారు.

మద్యం షాపులను మూయించిన మద్యం ప్రియులు

దమ్మపేట డిశంబర్ 31, మనం న్యూస్ :
అధిక ధరలకు మంధు విక్రయాలు జరుపుతున్నారని ఆంధోళన చేస్తూ శనివారం రాత్రి మద్యం ప్రియులు మద్యం దుఖాణాలను మూయించారు. యం ఆర్ పి కంటే ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతూ మద్యం ప్రియుల రక్తాన్ని జలగ లా పీల్చి సొమ్ముచేసుకుంటున్నారని ఆందోళన చేపట్టారు. మండల కేంద్రం లోని మద్యం దుకాణాల వద్ద భారీగా మద్యం ప్రియులు గుమ్మిగూడి అధిక ధరలకు విక్రయించే మద్యం దుకాణాలను బలవంతంగా మూయించారు. ఒక్కొక్క క్వార్టర్ బాటిల్ పైన 10 రూ.ల నుండి 15 రూ.ల వరకు అధనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అసలే ప్రభుత్వం ధరలు పెంచి సామాన్యుడిపై భారం వేస్తే వాటికి మరింతగా జోడించి అధనపు భారాన్ని సామాన్యులపై రుద్దుతున్నారని మద్యం ప్రియులు ఆవేధన చెందారు. బెల్ట్ షాపులపై ఎక్కువగా శ్రద్ధ చూపుతూ మద్యం దకాణాల వద్ద అధిక రేట్లకు విక్రయిస్తున్నారని గగ్గోలు చేశారు. బ్రాండెడ్ మందు కావాలంటే బ్లాకులో విక్రయిస్తున్నారని, అదీకూడా చాలా ఎక్కువ ధరలు చెల్లించి కొనుగోలు చేస్తున్నామన్నారు. అధిక ధరలకు మందు విక్రయిస్తే దుకాణాలను తెరవనీయబోమని మద్యం బాబులు



మధ్యం షాపులు మూయించిన ఆంధోళన కారులు

పట్టుబట్టడంతో ఆందోళన పెరిగింది. ఈ విషయం తెలుసుకున్న దమ్మపేట యసై ప్రవీణ్ సంఘటనా ప్రదేశానికి చేరుకొని ఆంధోళన కారులను పంపిచారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా మద్యం షాపులను మూయించారు.

ప్రభుత్వ బ్యాంకుల్లో సమాచార హక్కు చట్టం అమలుచేయాలి



ఈమెయిల్ ద్వారా కేంద్ర సమాచార కమిషనర్ ఎం.శ్రీధర్‌కు వినతిని పంపుతున్న యూత్‌క్లబ్ సభ్యులు

తల్లాడ డిసెంబర్ 31 మనం న్యూస్: దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బ్యాంకుల్లో సమాచార హక్కు చట్టం25 అమలు చేయాలని కోరుతూ కేంద్ర పమాచార కమీషనర్‌కు వినూత్నంగా యువకులు స్మార్ట్‌ఫోన్ ఈమెయిల్ ద్వారా వినతులను పంపారు.దాసరి వీరభద్రరావు యూ త్‌క్లబ్ ,ఐడియా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం తల్లాడలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు వద్ద నుంచి యువకులు స్మార్ట్‌ఫోన్ నుంచి ఈమెయిల్ ద్వారా కేంద్ర సమాచార కమిషనర్ ఎం.శ్రీధర్‌కు వినతులు పంపారు. సమాచార హక్కు చట్టం2005 అమలులోకి వచ్చి 12ఏళ్లు అవుతున్నప్పటికి దేశంలోని అనేక ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సమాచారహక్కు చట్టం అమ లుకు నోచుకోవడంలేదని,4(1)(బి) ప్రకారం సంభందిత బ్యాంకు ఉద్యో గుల వివరాలతో కూడిన 17 అంశాలు సమాచారం ప్రదర్శించాల్సి ఉన్నప్ప టికి అమలుకావడం లేదని వినతుల్లో పేర్కొన్నారు.ప్రజా సమాచార అధి కారి వివరాలు తెలిపే బోర్డులు కూడా బ్యాంకుల్లో ఏర్పాటు చేయని పరిస్థితి ఉందన్నారు.దేశ వ్యాప్తంగా ప్రభుత్వ బ్యాంకుల్లో సమాచార హక్కు చట్టం25 అమలు అయేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్షుడు దుగ్గిదేవర అజయ్‌కుమార్,కోశాధికారి గుడిపల్లి సైదులు,సహాయకార్యదర్శి గాదె క్రిష్ణారావు,కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, హను మంతరావు,గాదె విష్ణు,మేడి రామారావు, పూర్ణచంద ర్‌రావు, అంజి,శ్రీని వాసరావు, పుల్లయ్య పాల్గోన్నారు.

శ్రీనిధి కాన్సెప్ట్ పాఠశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



శ్రీనిధి కాన్సెప్ట్ పాఠశాల నందు కేక్‌ను కట్‌చేస్తున్న చేస్తున్న బి. అంజన్‌బాబు



నృత్యం చేస్తున్న విద్యార్థినిలు

మధిర, డిసెంబర్ 31, మనం న్యూస్ : మండల పరిదిలోని ఆత్కూరు గ్రామంలో ఉన్న శ్రీనిధి కాన్సెప్ట్ పాఠశాల నందు ఆదివారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించి, విద్యార్థులు ఆడిపాడి ఆనందగా గడిపారు. ఈ సంద ర్భంగా శ్రీనిధి విద్యా సంస్థల కరస్పాండెంట్ బి. అంజన్‌బాబు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు సాగే విధంగా తమ చదువులను కొనసాగించాలన్నారు. పరీక్షలు దగ్గర పడుతున్నాయని నూతన సంవత్సరంలో వచ్చే వార్షిక పరీక్షలకు సిద్ధంగా ఉండాలని కోరారు. మంచిగా చదువుకొని అధిక మార్కులు తెచ్చుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. నూతన సంవత్సరంలో అందరూ ఆనందంతో జీవిం చాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులు వేసిన నృత్య ప్రద ర్శనలు ఆకట్టుకున్నాయి. తొలుత బి. అంజన్‌బాబు కేక్ కటట్‌చేసి నూతన సంవత్సర వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివా సరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం పన్నుల వసూళ్ళు : డీపీవో శ్రీనివాసరెడ్డి

అన్ని గ్రామ పంచాయితీల్లో ఎల్ఇడి బల్బుల ఏర్పాటుకు చర్యలు

మధిర, డిసెంబర్ 31, మనం న్యూస్ : జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీల్లో నూరుశాతం ఇంటి పన్ను వసూల్లు చేసేలా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 201617 ఆర్థిక సంవత్సరంలో 96.6 శాతం ఇంటి పన్ను వసూళ్ళతో రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచామని తెలిపారు. జిల్లాల విభజన అనంతరం ఖమ్మం జిల్లాలో 201718 ఆర్థిక సంవత్సరంలో రూ. 15 కోట్ల ఇంటి పన్నుల వసూళ్ళ లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని నూరు శాతం వసూలు చేసి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో జిల్లాను నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై దృష్టి పెట్టడం వలన పన్నుల వసూళ్ళలో కొంత జాప్యం జరిగిందని మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి అయినందున ఇకపై పన్నుల వసూళ్ళపై దృష్టిపెట్టి లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. జిల్లాలోని 20 మండ లాల్లో 427 గ్రామ పంచాయితీలు ఉన్నాయని వీటిలో 73,191 వ్యక్తిగత మరుగుదొడ్లను నూతనంగా నిర్మించడం జరిగిందన్నారు. జిల్లాలో అన్ని పంచాయితీల్లో ఎల్ఇడి బల్బులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపిడివో పి.ఆల్బర్ట్, ఇవోఆర్‌డి రాంబాబు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిపివో శ్రీనివాసరెడ్డి

ఎంపీ నిధులు మంజూరికై 'కారం' కృషి



మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు కారం శ్రీరాములు

దమ్మపేట డిశంబర్ 31, మనం న్యూస్ : రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి యంపీ ల్యాడ్స్ నుండి మండలానికి 20 క్షల నిధులను మం జూరి చేసినట్లు మండల కాగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారం శ్రీరాములు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మొదటి విడత గా నాగుపల్లి, జగ్గారం, పట్వారిగూడెం, ముష్టిబండ పంచాయితీలలో సిసి రోడ్లు నిర్మించుటకై నిధులు కేటాయించినట్లు కారం తెలిపారు. ఈ సందర్భంగా రేణు కా చౌదరికి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలి పా రు. ప్రతి సంవత్సరం యంపీ ల్యాడ్స్ నుండి నిధులు మంజూరి జరుగు తుం టాయని, వాటిని సద్వినియోగం చేసి ప్రజలలోకి తీసుకు పోయే నాయకులను ప్రజలు గుర్తుంచుకుంటారని తెలిపారు. అలాగే రెండవ విడత గా మరో 30 లక్షల నిధులకు ధరఖాస్తు చేయడం జరిగింది అని తెలిపారు. రెండవ దఫా వచ్చిన నిధులను అంకం పాలెం, మల్కారం, నాచారం, ఆకినేపల్లి, అల్లిపల్లి, మొద్దులగూడెం, దమ్మపేట, దమ్మపేట మోడల్ కాలనీలలో ఉపయోగించి సిసి రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. రేణుకా చౌదరికి దమ్మపేట పై అత్యంత గౌరవం ఉన్నదని అందుకే, అడిగిన వెంటనే నిధులు మంజూరి చేశారని తెలిపారు. ఈ సమావేశంలో కాకా ప్రసాదు, వాసం ఎను తదితరులున్నారు.

కార్యకర్తలం సిద్ధం...ఓటర్లు సిద్ధం.... మా నాయకుడెవరు....?

– నియోజక వర్గంలో కాంగ్రెస్ అధిష్టానం దృష్టి సారించాలి.

– కార్యకర్తల ఆవేదన

అశ్వారావుపేట డిసెంబరు 31, మనం న్యూస్ : మేం సిద్దంగా ఉన్నాం..... మా ఓటర్లు సిద్దంగా ఉన్నారు... కానీ మాకు దిశ,మార్గం చూపించే మా నాయకుడెవరని మధన పడుతున్నారు కాంగ్రెస్ కార్యకర్తలు. అశ్వారావుపేట నియోజక వర్గం అయిన దగ్గర నుండి ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగితే మూడవసారి. మొదటి సారి ఈ నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగిరింది. రెండవ సారి వైయస్సార్ కాంగ్రెస్ గెలిచింది. మరి మూడవసారి కోసం కాంగ్రెస్ కార్యకర్తలు విజయ ధరహాసంతో ఎదురుచూస్తున్నారు. కానీ వీరిని ఒక సన్మార్గంలో నడిపించే బలమైన శక్తి కోసం ఎదురుచూస్తున్నారు.

ఎందుకంటే సిట్టింగ్ అదికార పార్టీకి ధీటుగా బరిలో దిగి పోరాటం చేయడమంటే చాలా శక్తి యుక్తులు ప్రయోగించాల్సి ఉంటుంది, కాబట్టి ఈ నియోజక వర్గంపై అధిష్టానం ఎక్కువగా శ్రద్ద చూపాలని, సరైన వ్యక్తిని ఇక్కడి కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకుడిగా నియమించాలని కార్యకర్తలు కోరుతున్నారు. ఇకడ ఎవరికి వారే యమునా తీరులా ప్రవర్తిస్తున్నారు. ఒక నియమ నిబద్ధత లేదని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది ఓ చోట సమావేశం జరిపి వారికి వారే జిల్లా స్థాయి నాయకులమని ప్రకటించుకోవడం జరుగుతుంది. మరొక వర్గంలో కొంతమంది వలస కార్యకర్తలను తీసుకొనిపోయి వారికి ఏవేవో తాత్కాలిక పదవులు కట్టబెట్టి నాయకత్వం కావాలంటూ మరికొందరు చేస్తున్నారు. దీనితో స్థానికంగా ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులకు తలనొప్పిగా ఈ వ్యవహారం మారింది. కొందరైతే అసలు రాజకీయ సన్యాసమే ఉత్తమం అనుకుంటూ పార్టీకి చాలా దూరంగా ఉంటున్నారు. నియోజక వర్గంలో ఇప్పటి వరకు ఎక్కడా కూడా భారీగా జన సమీకరణ చేసి పార్టీ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోయిన సందర్భాలు లేవు. ఎవరికి వారే తమ స్వంత ఖర్చులు పెట్టాలంటే తప్పించుకు తిరుగుతున్నారు. మరి పార్టీని ముందుకు తీసుకుపోవడంలో అలసత్వం చూపే కొందరి నాయకులకు అసెంబ్లీ టికెట్ పై మక్కువ ఎందుకని సీనియర్ కాంగ్రెస్ వాదులు వాధిస్తున్నారు. ఎవరికి వారే ముసుగులో గుద్దులాట లాగా చాపక్రింద నీరులా వారి వారి పనులలో నిమగ్నమై పార్టీ కార్యకర్తలను తమకు అనుకూలంగా మలుచుకునే యోచనలో పడ్డారు. ఇంతకీ కాంగ్రెస్ అధీష్టానం దృష్టిలో ఈ నియోజకవర్గంలో నాయకత్వం పై దృష్టి ఎవరిపై ఉందని కార్యకర్తలలో అనుమానాలు వస్తున్నాయి. అహర్నిశలు పార్టీకోసం పనిచేసే నాయకుడెవరు...? ఈ ప్రశ్నలకు సమాధానం అధిష్టానం పైనే వదిలేస్తే మంచిదని కార్యకర్తల అభిప్రాయం.

విశ్రాంత ఉపాధ్యాయులు కామేశ్వరరావు మృతి

సత్తుపల్లి డిసెంబర్ 31 మనం న్యూస్(రూరల్); విశ్రాంత ఉపా ధ్యాయులు ముళ్ళపూడి కామేశ్వరరావు,(78) ఆధివారం హైదరాబాద్‌లో మృతి చెందారు,వయోలిన్ సంగీత విద్వాంసులుగా కామేశ్వరరావు పేరు గడించారు,ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో కుమారుడు (పత్రికా సంపాదకులు)నియోగి వద్ద ఉంటున్నారు పౌరాణిక,నటుడిగా కామేశ్వ రరావు ఒకతరం నటుడైన ఆచంట వెంకటరత్నం నాయు డు,పీ సాపా టి,షణ్ముకాంజనెయరాజు వంటి ప్రసిద్ది చెందిన రంగస్థల కాళాకా రుల తో కలిసి వివిధ పౌరాణిక పాత్రలలో నటించారు కామేశ్వరరావు మృ తి పట్ల సృజన సాహిత్య,సమాఖ్యా చార్యులు వాసు రామ కృష్ణ,మదుసూధనరాజు, సీతారావమ్మ, గురుజ్యోతి వ్యవస్థాపక రక్షకులు చిత్తలూరి ప్రసాద్,ఉడతనేని సత్యం చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉడతనేని అప్పారావు,విశ్రాంత ఉద్యోగుల సంఘం అద్యక్షులు చెంచిరెడ్డి సంతాపం తెలిపారు.

సాక్షరభారత్ కోఆర్డినేటర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం

జెడ్పీటిసి,ఎంపీపీలకు ఘనంగా సన్మానించిన సాక్షరభారత్ కోఆర్డినేటర్లు
సమస్యలను పరిష్కారించాలని సాక్షరభారత్ కోఆర్డినేటర్ల విన్నపం
కోఆర్డినేటర్లకు వేతనాలు పెంచి ఆదుకోవాలి
కామేపల్లి జెటిపిటిసి మేకల మల్లిబాబుయాదవ్


సమస్యల వినతిపత్రం అందజేస్తున్న కో ఆర్డినేటర్లు

కామేపల్లి డిసెంబర్31,మనం న్యూస్ : సంపూర్ణ అక్షరాస్యత సాధనకు సైనికుల్లా కృషి చేసి సమాజ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న సాక్షరభారత్ మం డల,గ్రామ కోఆర్డినేటర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని సాక్షరభారత్ కోఆర్డినేటర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుముల రమేష్ సార థ్యంలో కామేపల్లిలో కోఆర్డినేటర్లు ఆదివారం కామేపల్లి జెటిపిటిసి మేకల మల్లిబాబుయాదవ్,ఎంపిపి మాళోత్ సరిరానాయక్‌లకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా సాక్షరభారత్ కోఆర్డినేటర్లు నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని జెడ్పీటిసి మేకల మల్లి బాబు యాదవ్,ఎంపిపి మాళోత్ సరిరానాయక్‌లను శాలువలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అనంతరం జెడ్పీటిసి మేకల మల్లిబాబుయాదవ్,ఎంపిపి మాళోత్ సరిరానాయక్‌లు మాట్లాడుతూ సాక్షరభారత్ కోఆర్డినేటర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం కోఆర్డినేటర్లకు వేతనాలు పెంచి చెల్లించి


జడ్పీటీసీ, ఎంపీపీలను సన్మానిస్తున్న దృశ్యం

ఆదుకోవలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,203 జీవో ప్రకారం కాంట్రాక్ట పద్ధతిన పనిచేస్తున్న కోఆర్డినేటర్లను రెగ్యూలర్ చేయాలని కోరారు.నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో సిబ్బంది ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు.పెండింగ్‌లో ఉన్న 15నెలల వేతనాలను విడు దల చేయాలని కోరారు.మండల కోఆర్డినేటర్లకు రూ.6వేల నుండి 30వేల వరకు,గ్రామ కోఆర్డినేటర్లకు రూ.2వేల నుండి 10వేల వరకు గౌరవ వేతనాలు పెంచా లని ,ఎంసివోలకు నెలకు రూ.3వేలు ఎస్‌టిఎలు చెల్లించాలని,కంప్యూటర్ సదుపాయం కల్పించాలని,పనిభారం తగ్గించాలని కోరారు.సంపూర్ణ అక్షరాస్యత కార్య క్రమాలలో పూర్తిగా విధులు నిర్వహించేలా చూడాలని,ఇతర పనులలో కోఆర్డినేటర్ల భాగస్వామ్యంలో నియంత్రించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే కోఆర్డినేటర్లకు ప్రతి నెల 1వ తేదీనే వేతనాలు చెల్లించాలన్నారు.అనతి కాలంలోనే ఆరంభం కానున్న సంపూర్ణ అక్షరాస్యత సాధనకై ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేయనున్న కొత్త పథకం కూడా 18వేల సాక్షరభారత్ కోఆర్డినేటర్లతోనే కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి తాహశీల్దార్ టి.వేణుగోపాల్,ఎంపిడివో పి.విజయ,ఎంఇవో పి.ప్రసాదారావు, ఇజిఎస్ ఏపివో బి.కోటేశ్వరావు,ఇవోఆర్‌డి పి.ఉమాకుమారి,పంచాయితీ కార్య దర్శులు రాయల కరుణాకర్,మౌనిక,యాకలక్ష్మీ,కోఆర్డినేటర్ల రాష్ట్ర కమిటి సభ్యురాలు సిహెచ్.అంజలి, భట్టు ఇరానీ,యు.ఉమదేవి,భూక్యా శ్రీను, భూక్యా శంకర్‌నాయక్,షేక్ ఖా జా,ఎ.శివ ,ఇ.భీమా ,మోహన్ రావు,శ్రీరా ములు,విజయ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం : గడిపల్లి కవిత

నూరుశాతం బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత మండలంగా మధిర

మధిర, డిసెంబర్ 31, మనం న్యూస్ : పారిశుధ్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమౌతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత పేర్కొన్నారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఆదివారం మధిర మండ లాన్ని నూరుశాతం బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత మండలంగా ఆమె ప్రకటించారు. ఎంపిపి వేమిరెడ్డి వెంకట్రావమ్మ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ 85 శాతం వ్యాధులు అపరిశుభ్రతకారణంగానే వస్తున్నాయని ప్రధానంగా బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేయడమే దీనికి కారణమన్నారు. మధిర మండలంలోని 23 గ్రామ పంచా యితీల్లో 2210 వ్యక్తిగత మరుగుదొడ్డను నిర్మించడం అభినం దనీయ మన్నారు. మరుగుదొడ్లు నిర్మించడంతోనే సమస్య తీరిపోలేదని వాటిని ఉప యోగించేలా ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత, అధికారులు, ప్రజా ప్రతినిధులదేనన్నారు. బహిరంగంగా మల, మూత్ర విసర్జన చేస్తే జరిమా నాలు విధిస్తారనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపించి మారు మూల గ్రామాలకు సైతం నిర్మాణానికి అవసరమైన సామాగ్రిని పంపించడం వల్లనే నిర్మాణాలు పూర్తి అయ్యాయన్నారు. గ్రామ సీమలే దేశానికి పట్టుగొ మ్మలు అన్న గాంధీజి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్ల నిర్మాణానికి


సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి చైర్‌పర్సన్ గడిపల్లి కవిత

కృషి చేసిన సిబ్బందికి ప్రశంసా పత్రములను అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాసరెడ్డి, జడ్‌పిటిసి మూడ్ ప్రియాంక, ఎంపి డివో పి.ఆల్బర్ట్, ఎంఇవో వై. ప్రభాకర్, డిప్యూటి తహశీల్దార్ ఉపేందర్, ఇవో ఆర్‌డి రాంబాబు, ఐకెపి ఏపిఎం రాంబాబు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయితీ కార్యదర్శులు, ఇజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ఆదేశిస్తే పోటీకి సిద్ధం : గడిపల్లి కవిత

మధిర, డిసెంబర్ 31, మనం న్యూస్ : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఆదేశిస్తే పోటీచేసేందుకు సిద్దంగా ఉన్నానని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత పేర్కొన్నారు. ఆదివారం ఆమె మధిర వచ్చిన సందర్బంగా స్థానిక ఎంపిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడుతూ ప్రజా సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకొని గత 15 సంవత్సరాలుగా రాజకీయాల్లో పనిచేస్తున్నట్లు తెలిపారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో పార్టీ అనుమతి ఇస్తే మధిర నియోజకవర్గం నుంచైనా పోటీచేస్తానని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులతో జిల్లా పరిషత్ చైర్మన్‌గా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. మిషన్ భగీరధ ద్వారా వచ్చే ఉగాది నాటికి ఇంటింటికి రక్షిత మంచినీటిని అందించ నున్నట్లు తెలిపారు. జిల్లాలో డబుల్ బెడ్‌రూం ఇ ళ్ళ నిర్మాణం పెద్ద ఎ త్తున జరుగు తు ందన్నారు. మంత్రి తుమ్మల జిల్లాలోని మారుమూల గ్రా మాలకు సైతం డబు ల్ రోడ్లను నిర్మిం చిన


సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి చైర్‌పర్సన్ గడిపల్లి కవిత

ట్లు ఆమె తెలిపారు. జిల్లాలో 9 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు భక్తరామదాసు, సీతారామదాసు ప్రాజెక్టులను నిర్మి స్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపిపి వేమిరెడ్డి వెంకట్రావమ్మ, జడ్‌పిటిసి మూడ్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 1)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)
ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహా రాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)
ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆ లస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అ నుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)
కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలి స్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)
కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తా రు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)
కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభే దాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)
కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగు తుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)
కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్య తలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)
కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)
కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధు మిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవ కాశం ఉంది.


మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ట 1,2)
కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడ తాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదు వుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ట 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)
కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)
కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

రైతులను నట్టేట ముంచిన 2017

- సబ్బండ వర్గాలకు ప్రయోజనం నిల్
- పోలీస్ కమిషనరేట్‌గా ఏర్పడి ఏడాది
- 'సుడా'గా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం
- నూతన ఏడాదిలోనైనా ఆశలు చిగురించేనా...



ఖమ్మం మిర్చి మార్కెట్‌లో రైతుల అవస్థలు(ఫైల్)



భక్తరామదాసు ప్రాజెక్టును ప్రారంభిస్తున్న కేసీఆర్

ఖమ్మం బ్యూరో, మనం న్యూస్ : జిల్లాలోని అన్ని వర్గాలకు 2017 సంవత్సరం అంతగా కలిసి రాదనే చెప్పాలి. ముఖ్యంగా రైతులను నట్టేట ముంచింది. సాగర్ రాక లక్షల ఎకరాల్లో ఆయకట్టు సాగు కాకపోవడం, అయిన చోట పంట దెబ్బతినడం, చేతికొచ్చిన పంటకు గిట్టుబాటు ధర రాక పోవడం, అదే మని అడిగిన రైతులను జైలుకు పంపడం ఈ ఏడాదిలో జరిగాయి. రోజుల తరబడి మిర్చి రైతులు ఖమ్మం మార్కెట్‌లో వ్యయప్రయాస లోర్చారు. దళితులకు భూ పంపిణీ జరగలేదు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపికలో అనర్హులకు దక్కడంతో అర్హులు ఆందోళన చేసిన ఘటనలు ఉన్నాయి. భక్తరామదాసు ప్రాజెక్టు, పాలేరు పాత కాలువ పూర్తి కావడమే ఈ ఏడాదిలో సానుకూల అంశం.

జిల్లాలో 14,01, 639 మంది జనాభా ఉంది. 3,82,929 కుటుంబాలు ఉన్నాయి. ఇందులో పురుషులు 6,99,124 మంది, మహిళలు 7,02,515 మంది ఉన్నారు. మొత్తం జనాభాలో 2,79319 మంది దళితులు ఉన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకాన్ని జిల్లాలో నీరుగారిపోయింది. జిల్లాలో అర్హులు 68 వేల మంది ఉంటే కేవలం 90 మందికి మాత్రమే పంపిణీ చేశారు.

రైతులు ఈ ఏడాది తీవ్రంగా నష్టపోయారు. సాగర్ జలాలు రాక సుమారు రెండున్నర లక్షల ఎకరాల్లో వరి సాగు కాలేదు. వైరా రిజర్వాయర్ కింద అదే పరిస్థితి నెలకొంది. మద్దతు ధర కోసం ఆందోళన చేసిన రైతులు కడుపు మంటలో వ్యవసాయ మార్కెట్‌ను ధ్వంసం చేయడంతో కొంత మందిని జైలుకు పంపారు. వీరి తరుపున విపక్షాలు ఆందోళనలు చేశాయి.



భక్తరామదాసు ప్రాజెక్టు ముఖచిత్రం(ఫైల్)

తండాలను పంచాయతీలుగా చేస్తామన్న ప్రభుత్వం ప్రతిపాదనలకే పరిమితమైంది. అధికారిక సమాచారం ప్రకారం జిల్లాలో 427 పంచాయతీల్లో 500 మంది జనాభా కలిగిన తండాలు 65 ఉన్నట్లు గుర్తించి ప్రభుత్వానికి పంపారు. ఇంతవరకూ అది కార్యరూపం దాల్చలేదు.

నగరం నడిబొడ్డున ఉన్న కలెక్టరేట్‌ను రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలేనికి తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై విపక్షాలు ఆందోళనలు చేపట్టాయి. తొలుత రైతులు భూములు ఇవ్వడానికి అంగీకరించకపోయినా కలెక్టర్ జోక్యం చేసుకుని వారికి భారీగా పరిహారం అందించేందుకు కృషి చేశారు. కలెక్టరేట్ తరలింపు విషయంలో అధికార పార్టీ చాలా విమర్శలు ఎదుర్కొంది.

ప్రభుత్వం జిల్లాలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ పథకంలో అర్హులకు ఇళ్లు అందలేదనే విమర్శలు వచ్చాయి. కారేపల్లి, నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో అర్హులైన పేదలు ఆందోళనలు చేశారు.

ఉద్యోగ క్రమబద్ధీకరణ కోసం సెర్ప్ సిబ్బంది సుమారు నెల రోజులకు పైగా సమ్మె చేసి ఆందోళన బాట పట్టారు. చివరకు ప్రభుత్వం వారితో చర్చించి సమ్మెను విరమింపచేసింది.

సానుకూల అంశాలు...

పాలేరు నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన భక్త రామదాసు ప్రాజెక్టును కేవలం 6 నెలల్లో పూర్తి చేశారు. దీని ద్వారా పాలేరు నియోజకవర్గంలో సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది. పాలేరు పాత కాలువకు మరమ్మతులు చేయించి పాలేరు నుండి నీటిని విడుదల చేయించారు. తద్వారా నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు సాగు నీరు అందిన పరిస్థితులు ఉన్నాయి. ఈ రెండింటిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి అమోఘం.

జిల్లాకు చెందిన పలువురు టీఆర్ఎస్ నేతలకు నామినేటెడ్ పదవులకు దక్కాయి. అదే సందర్భంలో ఉద్యమ నేతలకు తగిన ప్రాధాన్యత రాలేదనే విమర్శలు వచ్చాయి. ఎస్‌బి బేగ్, ఆర్‌జెసి కృష్ణ, కొండబాల కోటేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లుకు రాష్ట్ర స్థాయి పదవులు దక్కాయి. జిల్లా స్థాయిలో గ్రంథాలయ చైర్మన్‌గా ఖమర్ నియమితులయ్యారు. ఇంకా కొన్ని మార్కెట్ కమిటీలకు, దేవస్థాన కమిటీలకు పాలకవర్గాలను నియమించలేదు.


ఈ ఏడాది ఆరంభంలో ఖమ్మం కమిషనరేట్‌గా ఆవిర్భవించింది. పలువురు డిఎస్‌లకు, సిఐలకు, ఎస్ఐలకు ప్రమోషన్లు లభించాయి. సిపి తఫ్సీర్ ఇక్బాల్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేశారు. హాక్‌ఐ, షీటీమ్ ద్వారా ప్రజల్లోకి వెళ్లారు. తద్వారా ఈ ఏడాదిలో నేరాలు తగ్గాయి.

ఖమ్మం నగరాన్ని స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(సుడా)గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిలో ఎంఎల్‌ఏ పువ్వాడ కృషి బాగుంది. మొత్తం 61 పంచాయతీలను ఇందులో విలీనం చేశారు. ఖమ్మం నుండి కొణిజర్ల మండలం దిద్దుపూడి వరకు సుడాలో కలుపుతూ నిర్ణయించారు.

ఖమ్మం కార్పొరేషన్‌లో అభివృద్ధి చేసేందుకు పాలకవర్గానికి తోడుగా ఉండేలా ఐఏఎస్ స్థాయి అధికారిని కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఆయన రాకతో కార్పొరేషన్‌లో కొంతమార్పు వచ్చినట్లు తెలుస్తోంది.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సతీమణి పరామర్శ

మహదేవ్‌పూర్,డిసెంబర్ 31,మనం న్యూస్ : మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాసు మధనమ్మ కుటుంబ సభ్యులను మంథని ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సతీమణి పుట్ట శైలజ ఆదివారం పరామర్శించి ,ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం మహదేవ్‌పూర్ మండల పరిధిలోని సూరారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో తంగళ్ళపల్లి శ్రీనివాస్ మతి చెందిగా మృతుని కూతురు తంగళ్ళపల్లి రమ్య ను పరామర్శించి ,ప్రగాఢ సానూభూతి వ్యక్తం చేశారు.అనంతరం మాట్లాడుతూ తల్లీ,తండ్రులను కోల్పోయి అనాధ గా మారిన రమ్యకు అండగా ఉంటామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహదేవ్‌పూర్ టిఆర్ఎస్ మండలాధ్యక్షులు,సింగిల్ విండో చైర్మెన్ శ్రీపతి బాపు, జిల్లా గ్రంథాలయ సంస్థ



డైరెక్టర్ మహేష్, యుగేందర్, మధు తో పాటు తదితరులు ఉన్నారు.

వాసవిక్లబ్ అధ్యక్షుని ఎన్నిక

చిట్యాల/మనంన్యూస్:డిసెంబర్31,మండలంలోని నైన్‌పాక గ్రామంలోని వాసవిక్లబ్ శ్రీరామలింగేశ్వరస్వామి మండల అధ్యక్షునిగా నూకవీరయ్యను ఎన్నుకున్నట్లు డిప్యూటి గవర్నర్ అడ్డగూడి రాజేందర్ తెలిపారు.ప్రధానకార్యదర్శిగా కొమురవెళ్ళి రాజు,కోశాధికారి చిన్నాల రమేష్,ఉపాధ్యక్షులు భూపతి వేణు,సహాయకార్యదర్శి అకినెపల్లి మదునయ్య,ప్రచార కార్యదర్శి తనుకు శ్రీనివాస్,లను ఏకగ్రావంగా ఎన్నుకున్నట్లు జోన్ చైర్మన్ గొరిశెట్టి తిరుపతి తెలిపారు.

వణికిస్తున్న చలిపులి

దినదినం తగ్గిపోతున్న ఊష్ణోగ్రతలు

మహదేవ్‌పూర్,డిసెంబర్ 31,మనం న్యూస్: దిన దినం తగ్గుతున్న ఊష్ణోగ్రతలతో చలి విజృంభిస్తున్నది. మండలంలో గత వారం రోజుల కంటే చలి తీవ్రత ఎక్కువైంది.రోజు రోజు కు తగ్గిపోతున్న ఊష్ణోగ్రతలకు తోడు గా అటవి ,గోదావరి ఈదురు గాలులతో ప్రజలు వణికిపోతున్నారు.చిన్నారులు,వృద్దులే కాకుండా యువతి,యువకులు సైతం చలికి గజగజ లాడుతున్నారు.చలి నుండి కాపాడుకోవ డానికి ప్రజలు నానా తంటాలు పడుతున్నారు.మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ప్రజలు, చిన్న చితక,ముసలి,ముతక చలి తీవ్రత నుండి ఉపశమనం పొందే ందుకు తెల్లవారు జామునా, సయంకాల సమయంలో వేళల్లో చలి మంటలు వేసుకుంటూ, వెచ్చదనాన్ని పొందుతున్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన స్పీకర్

భూపాలపల్లి డిసెంబరు 31,మనం న్యూస్ : భూపాలపల్లి మండల కేంద్రంలోని కాశింపల్లి గ్రామానికి చెందిన మామిడి స్వామి గత కొంత కాలం అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని ఆదివారం నాడు శాసనసభాపతి సిరికొండా మదూసూదనా చారి పరామర్శించి ,ఆర్థిక సహాయం రూ.లు 4వేలు అందించారు.వారి కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి రవి, పట్టణ అధ్యక్షులు క్యాతరాజు సాంబమూర్తి,మండల అధ్యక్షులు మాందల రవిందర్‌రెడ్డి ,పైడిపెల్లి రమేష్, తాటి వెంకన్న, 19 వార్డు అధ్యక్షులు మామిడి కుమార్,వేశాలరవి, తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో రెగ్యులర్ వైద్యులను నియమించాలి



మంగపేట డిశంబర్ 31: మనం న్యూస్: మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రెగ్యులార్ వైద్యులు లేక రోగులు అరిగోస పడుతున్నారు. అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు ఉంటున్నారు, రోగులకు వైద్యం చేసేందుకు ఒక్కరు కూడ అందుబాటులో లేక పోవడంతో పల్లె ప్రజలు అనారోగయంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన 8 నెలలుగా వైద్యులు లేక ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. ఫార్మసిస్టులు, కిందిస్థాయి సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారు. మండలంలో మరోక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్రాహ్మణపల్లిలో ల క్షల రూపాయల వెచ్చించి నిర్మిం నప్పటికి అధికారికంగా పూర్తి స్తాయి లో ప్రారంభించలేదు. బుద, గురువారాలలో చిన్న పిల్లలకు నెల వారీ ఇంజక్షన్లు తప్ప ఎలాంటి వైద్యం అందించేందుకు సిబ్బందిగానీ, వైద్యులు గానీ లేక పోవడతో చుట్టుపక్కల గిరిజన గ్రామాల నుండి వచ్చే ప్రజలు, రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ ప్రజలు వైద్యం అందక ఇన్ని ఇబ్బందులు పడుతున్నా సంబందిత ఉన్నత స్తాయి అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించకపోవడంలో దారుమంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకుడ స్పందించి మండలంలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని స్తానికులు కోరుతున్నారు.

తుమ్మూరు కేంద్రంగా సబ్సిడీ గొర్రెలు అక్రమ రవాణ





- కోట్లలో కుంభకోణం
- అధికారుల పర్యవేక్షణ లోపం
- తుమ్మూరు కేంద్రంగా అక్రమ రవాణా
- కొందరి అధికారుల పర్యవేక్షణలోనే ఈ తతంగం
- దళారులు లబ్ధిదారులు కుమ్మకై ప్రభుత్వ పథకాలకు తూట్లు
- గొర్రెలు విక్రయానికి ముందుగానే వేలుగులోకి తేచ్చిన మనం దిన పత్రిక కథనం







సత్తుపల్లి డిసెంబర్ 31 మనం న్యూస్: ఉపాది కోసమని ప్రభుత్వం సబ్సిడీపై గోర్రెలను పంపిణీ చేస్తుంటే కొందరు దళారులు అధికారులతో చేతులు కలిపి తెలంగాణ ఆంధ్రా రాష్ట్రాల సరిహద్దు గ్రామాలను అవాసాలుగా చేసుకుని,గొర్రెలను అక్రమ రవాణా చేస్తూ కోట్లాది రూపాయల పధకానికి తూట్లు పొడుస్తున్నారు.ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలోని తుమ్మూరు గ్రామ సివారు చేరువు కట్టని కేంద్రంగా చేసుకుని కొన్ని నెలలుగా ప్రభుత్వం వారు అంధించే సబ్సిడీ గొర్రెల యూనిట్లను పక్కదోవ పట్టిస్తున్నారు.స్థానికులు ఇచ్చిన విస్వసనీయ పమాచారంతో కోన్ని రోజుల పాటు మనం దిన పత్రిక ప్రతినిధులు నిఘా పెట్టడంతో ఈ నిఘాలో ఊహించలేని నిజాలు బట్టబయలైయ్యాయి,ఇక్కడ జరిగే అవకతవకలు వేయ్యి,లక్షల్లో కాదు.... ఏకంగా కోట్ల రూపాయలలో గోర్రెల గోల్‌మాల్ జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాధవ,కురమ,గొల్లలకు, వారి వృతులకు అనుగుణంగా ఉపాధి కోసం ఒక్కోక్క కుటుంబానికి సబ్సీడిపై ఒక్కో యూనిట్‌కు 19 గొర్రెలు, ఒక పోట్టేలు రాష్ట్ర ప్రభుత్వం అందింస్తుంది,లబ్ధిధారులకు ఇచ్చే గొర్రెలకు రవాణా ఖర్చుతో కలిపి మొత్తం సుమారు లక్షా పదివేలు రూపాయలు చెల్లిస్తుంది. ఈ తతంగం స్థానిక పశు సంవర్ధక శాఖ అధికారుల సమక్షంలో జరుగుతుంది,సత్తుపల్లి పరిదిలో సుమారు నాలుగు వేలకు పైగా యూనిట్ల గొర్రెలను లబ్ధిధారులకు అందజేయడం జరిగింది ప్రభుత్వం వారు ఇచ్చె ప్రతి గొర్రె చెవులకు గుర్తింపుగా ట్యాగ్‌ను వేయ్యటం జరుగుతుంది.

అసలు కధ ఇక్కడ నుండే మొదలవుతుంది....

ప్రభుత్వం లబ్దిదారులను ఎంపిక చేసిన తరువాత స్థానిక అధికారులు ఆంధ్రా ప్రాంతం నుండి మంచి గొర్రెలను ఎంపిక చేసికుని కొనుగొలు చేసి,లబ్దిదారులకు ట్రాన్స్‌ఫోర్టు ద్వారా తెలంగాణ ప్రాంతానికి తిసుకొస్తున్నారు, దిన్నే ఆసరాగా చేసుకున్న కొందరు అధికారులు సూత్రధారులుగా వ్యవహరిస్తూ దళారులతో చేతులు కలిపి గొర్రెలను కనుమాయ చేస్తున్నారు.తెలంగాణా ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైన సత్తుపల్లి మండలం తుమ్మూరు గ్రామ చెరువు కట్టపై నిత్యం లారీలు,డీసీయం,బోలేరో,వాహనాల ద్వారా గోర్రెలను మార్పిడి చెస్తూ ఆంధ్రాకు తరలిస్తున్నారు .సత్తుపల్లి ప్రాంతంలో ఇప్పటికే పంపిణి చేసిన గొర్రెల్లో 80 శాతంకు పైగానే అక్రమ రవాణా జరిగినట్లు గ్రామస్తులు భహిరంగంగానే చెపుతున్నారు.

– అసలు లూటి ఎక్కడ జరుగుతుంది అంటే ...

మొదట అధికారులు ఆంధ్రా ప్రాంతానికి వెళ్ళి కొన్ని యూనిట్ల గొర్రెలను కోనుగోలు చేసుకొచ్చి లబ్ధిధారులకు అందజేస్తారు,ఇక్కడ కూడా అధికారులు చేతి వాటం ప్రదర్శిస్తున్నారు ఒక్కొక యూనిట్‌ను ఎంపిక చేసినందుకు సంబందిత అధికారికి ఐదు వేల రూపాయలు లంచంగా పుచ్చుకుంటున్నట్లు విస్వసనీయ సమాచారం గొర్రెలను రవాణా చేసే ధళారులు పశుసంవర్ధక శాఖ అధికారులు కుమ్మకై సబ్సిడి గొర్రెల పంపిణి పధకాని పక్కదోవ పట్టిస్తున్నట్లు కొందరు లబ్దిదారులు భహిరంగంగానే ఆరోపిస్తున్నారు, లబ్దిదారులకు అందజేయవలసిన గోర్రెలను ముందుగా సంబందిత అధికారులు ఏఏ మండలాలలో కోనుగోలు చెయాల్లో నిర్ణయిస్తారు కాని నిబందనలకు విరుద్ధంగా కొంత మంది అధికారులు ధళారులు పధకాని పక్కదోవ పట్టించే విధంగా వేరే మండలాలలో సడ్సిడిపైఅందించిన గెర్రెలకు ఉన్న ట్యాగ్‌లను తోలగించి ఆంధ్రా ప్రాంతంలోని మాంస దుకాణాలకు అమ్మేయ్యడం, కొన్ని గొర్రెలకు మళ్ళి కొత్త ట్యాగ్‌లు వేసి వేరే రైతులకు తిరిగి పంపిణి చేస్తున్నారు.

ఇది ఇక్కడ జరిగే అసలు కథ. ...

లబ్దిదారుల ఇళ్ళలో నుండి డైరెక్టుగా బోలేరో వాహనంలో సబ్సిడి గొర్రెలను ఆంద్రా ప్రాంతానికి తరలిస్తున్న దృశ్యాలు మనం ప్రతినిధుల కెమెరాలకు చిక్కాయి దింతో స్థానిక తహశీల్దార్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇవవ్వడంతో హుటాహుట్టిన అధికారులు తుమ్మూరు గ్రామానికి చేరుకున్నారు. అదే సమయంలో భద్రాద్రి కోత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నిరివారి గూడెం గ్రామానికి చెందిన వేములు పోలరాజు,గాయం సోమరాజులకు చెందిన నలభై సబ్సిడి గొర్రెలను ఖమ్మం జిల్లా వైరాకు చెందిన కొందరు లబ్దిదారులకు అమ్మేందుకు తుమ్మూరు చెరెవు కట్టపై రంగం సిద్దం చేసారు, ఆ ప్రాంతానికి అధికారులు మరియు మనం దినపత్రిక ప్రతినిదులు చేరుకొవడంతో ఖంగు తిన్న అక్రమార్కులు తప్పించుకునే ప్రయత్నంలో బాగంగా వార్త కవర్ చేస్తున్న మనం దిన పత్రిక బృందానికి ధళారులు, అధికారులు డబ్బులు ఇచ్చి ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నం చేసారు కాని అక్షరాలకు ఆయుధంగా వాస్తవాలను ప్రజల ముందుంచే మనం దిన పత్రిక బృందం ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుంగా నిజాని నిర్భయంగా ప్రజల ముందుంచే ప్రయత్నం చేసింది.

ఈ వ్యవహారంలో వైరా ప్రాంతానికి చెందిన అసిస్టెంట్ వేటర్నరి సర్జన్ రామారావు కూడా గోర్రెలకు కొత్త ట్యాగ్‌లు వేసేందుకు బ్యాగ్‌లను తిసుకుని వచ్చిన దృశ్యాలను మనం దినపత్రిక ప్రతినిదుల బృదం చిత్రికరించింది మొత్తం పది సభ్యులు ఉన్న బృదం ఈ గోల్‌మాల్ వ్యవహారంలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తుంది,తీగ లాగితే డొంక కదిలినట్లుగా జిల్లా స్థాయి అధికారి దృష్టి సారిస్తే భారి కుంభ కోణం వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నది,ఈ కుంభకోణంలో సంబందిత అధికారులు సంఘం పెద్దల హస్తం ఉంటుందని కొందరు అభిప్రాయ పడుతున్నారు, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ గోల్‌మాల్ వ్యవహారం పై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని స్థానికులు కోరుకుంటున్నారు. సత్తుపల్లి ప్రాంతంలో ఇప్పటి వరకు నాలుగు వేల యూనిట్ల గోర్రెలను అందజేసిన ప్రభుత్వ అధికారలు ఆయా యూనిట్లపై పూర్తి స్థాయిలో పర్యవేక్షణ కోరవడడంతో ఈ సబ్సిడి గోర్రెల అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిలుతుందని సంబందిత అధికారులు మరియు ప్రజలు భాహటంగానే చర్చించుకుంటున్నారు

పురుషోత్తపట్టణంలో రాపత్ ఉత్సవం



భద్రాచలం, డిసెంబర్ 31, మనం న్యూస్ : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి అధ్యయనోత్సవాలలో భాగంగా ఆదివారం పురుషోత్తపట్టణంలో రాపత్తు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీసీతారామచంద్రస్వామి వారికి గర్భగుడిలో విశ్వక్షేనపూజ, పుణ్యాహవచనం, ఆరాధన నిర్వహించారు. అనంతరం దర్బారు సేవ తదుపరి స్వామి వారిని ఊరేగింపుగా పురుషోత్తపట్టణమునకు తీసుకువెళ్ళి ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో ఆసీనులను చేసారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానాచార్యులు పొడిచేటి జగన్నాధాచార్యులు, అధర్వణ వేద పండితులు మురళీకృష్ణమాచార్యులు, సన్యాసి శర్మ, ఆలయ వేద పండితులు, ఆలయ సిబ్బంది, వేద విద్యార్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బోనకల్ ఎస్సై అలేటి ఇంద్రసేనారెడ్డితో మనం

ముందుగా బోనకల్ మండల ప్రజలకు, మనం పాఠకులకు, యజమాన్యానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు...



ఇంద్రసేనారెడ్డి..

మనం: ప్రస్తుతం మండలంలో శాంతి భద్రత పరిస్థితి ఎలా ఉంది..?

ఎస్సై: మండలంలో శాంతి భద్రతలు మా పీఎస్ పరిధిలోని గ్రామ ప్రజల సహకారంతో సమన్వయంగా ముందుకు వెళుతున్నాము. సమస్యాత్మక గ్రామాలను ముందుగానే గుర్తించి పెట్రోలింగ్‌తో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా శాంతి భద్రతలకు ఆంటకం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నాం.

మనం: మండలంలో సీసీ కెమెరాల పని తీరు ఎలా ఉంది..?

ఎస్సై: ప్రస్తుతం ఈ సీసీ కెమెరాలు బోనకల్ గ్రామ పంచాయితీ పరిధిలోనే నాలుగుచోట్ల ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కెమెరాలు స్టేషన్‌కు అనుసందానంలో ఉండటం వల్ల సమస్యలను చాలా వరకు నియంత్రించగలుగుతున్నాం.

మనం: ప్రెండ్లి పోలీసింగ్‌ను అమలు చేస్తున్నారా..?

ఎస్సై: మండల పరిధిలో ప్రతి ఒక్కరి రక్షణ ధ్యేయంగా రాజకీయాలకు అతీతంగా , స్నేహపూర్వక వాతావరణంలో ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా మా పీఎస్ పరిధిలో ప్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తున్నాము.

మనం: ఇసుక అక్రమ రవాణాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

ఎస్సై: ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నాము. రోజు వారి తనిఖీలతో కూపన్ల అధారంగా ఉన్న ట్రాక్టర్లను మాత్రమే అనుమతిస్తున్నాము. ఎవరైన అక్రమ ఇసుక తోలే వాహనాలను మా సిబ్బందితో పాటు , టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడులు జరిపి వాహనాలను సీజ్ చేసి కేసులను నమోదు చేస్తున్నాము.

మనం: 2017 సంవత్సరంలో స్టేషన్ పరిధిలో క్రైమ్ రేట్‌ఎలా ఉంది..? నమోదైన కేసులు ఎన్ని..? పెండింగ్‌లో ఉన్న కేసులు ఎన్ని..? ఎన్ని పరిష్కారం అయ్యాయి..?

ఎస్సై: నేను నూతన ఎస్సైగా బోనకల్ పీఎస్‌లో 5 నెలల క్రితమే చార్జ్ తీసుకున్నాము. ఈ సంవత్సరంలో మొత్తం 264 కేసులు నమోదయ్యాయి. పెండింగ్‌లో 20 కేసులుఉన్నాయి. లోక్ అదాలత్ లో కొన్ని కేసులు పరిష్కారము కావల్సిఉంది. ఈ నాలుగు నెలల కాలవ్యవధిలో మా పీఎస్ పరిధిలో ఒక కారు చోరి కేసు, రూ.1లక్ష 50వేల నగదు చోరి కేసు, తక్కువ వ్యవధిలో చేదించగలిగాం.

మనం: షీ టీం బృందాల పనితీరు ఎలా ఉంది..?

ఎస్సై: షీ టీమ్ బృందాలు మా స్టేషన్‌తో సమన్వయం చేసుకొని స్కూల్, కాలేజీ పరిధిలో సమావేశాలు పెట్టడం జరిగింది. మహిళలను, కాలేజి విద్యార్ధులను యూటీజింగ్ వంటి సమస్యలను నివారించగలుగుతున్నాం. చిన్న పిల్లలపై దాడులను కూడా నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా పోలీస్‌శాఖ ఆద్వర్యంలో జిల్లా స్థాయిలో చిన్న పిల్లలపై సంఘంలో ఏమైనా దాడులు జరిగినట్లు మా దృష్టి వస్తే శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకున్నాం.

మనం: మహిళలు ధైర్యంగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసే అవకాశం ఉందా..?

ఎస్సై: ఈరోజుల్లో మహిళలు చాలా చైతన్యవంతంగా, ధైర్యంగా ఆలోచించి ముందడుగు వేస్తున్నారు. ఫిర్యాదుల విషయంలోనైనా వారి సేవల కోసం మా స్టేషన్ పరిధిలో ఫిర్యాదులను స్వీకరించడానికి మహిళ కానిస్టేబుల్స్‌ను అందుబాటులో ఉంచుతున్నాం.

మనం: నకిలీ ప్రెస్ స్టిక్కర్లపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

ఎస్సై: రోజువారి తనిఖీలో భాగంగా ప్రెస్ స్టిక్కర్ వాహనాలు కనబడితే ప్రభుత్వం మంజూరు చేసిన కార్డు ఉంటే తప్ప మిగత వాహనాలపై కేసులు నమోదు చేస్తున్నాం.

అంగరంగ వైభవంగా
శ్రీరామచంద్రస్వామి నిత్యకల్యాణం





భద్రాచలం, డిసెంబర్ 31, మనం న్యూస్: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నిత్యకళ్యాణం భద్రాచలం రాముల వారి కోవెలలో బేడా మండపంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవమూర్తులను బేడా మండపానికి మేళతాళాలతో తీసుకువచ్చి కళ్యాణం జరిగిపించారు. నిత్యకళ్యాణంలో భాగంగా సహస్రనామార్చన జరిపించి, క్షేత్రమాహత్యాన్ని భక్తులకు తెలియజేసారు. అనంతరం విశ్వక్సేనారాధన, పుణ్యావహనము జరిపించి ప్రవర పఠించారు. అమ్మవారికి యోక్త్రధారణ, కంఖనధారణ, స్వామివారికి యజ్ఞోపవీత. దారణ అత్యంత రమణీయంగా జరపబడింది. కాన్యాదానం జరిపించి మహాసంకల్పం, మంగళాష్టకములు పఠించారు. మేళతాళాలతో భక్తులు తన్మయత్వంతో ఓలలాడుచుండగా జీలకర్రబెల్లంపెట్టి మాంగళ్యధారణ క్రతువు అత్యంత వైభవోపేతంగా జరిపించారు. తదనంతరం అక్షతారోహణ, బ్రహ్మబంధం, మంగళహారతి, మహాదాశిర్వచనం జరిపించి కళ్యాణక్రతువు ముగించారు. నిత్యకళ్యాణంలో పాల్గోన్న భక్తులకు తీర్ధప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిజిగానికి నచ్చిన ఆవాసం








తాడ్వాయి , డిసెంబర్ 31 మనం న్యూస్: ఈ గిజిగాడి గూడు.. ఎంత బావుందో చూడు....ఆహ్లాద కరమైన ప్రదేశం..చెరువు గట్టున ఈత చెట్టు... ఎంతో కాలంగా ఈ గిజిగానికి నచ్చిన అవాసం......గూడు కట్టుకునేందుకు అనువైన చెట్టు గూడు కట్టుకునేందుకు అనువైన ఈతచెట్టు ఎంతో కాలంగా ఈ గిజిగానికి నచ్చిన అవాసం... గూడు కట్టుకునేందుక అణువైన ఈతచెట్టు ఊతమిచ్చే విదంగా ఉంది. పుల్ల పుల్లను, గడ్డి పరకలను అన్నింటిని ఏరి ఆ ఈత చెట్టు కొమ్మలకు గూళ్ళు అల్లిక చేసి తమ పిల్లలకు చలి, ఎండ నుండి కాపాడేందుకే కాకుండు ఇతర పక్షులు, ప్రాణులనుండి రక్షించడానికి ఆ గూళ్ళ ను రక్షణ కవచంలా నిర్మించాయి. మనుషులు, జంతువులు, పెద్ద పక్షులు లాం టి వాటితో హానీలేకుండా చెరువు గట్టుపై చక్కటి ఆహ్లాదకరమైన ప్రదేశా న్ని ఎంచుకున్నాయి. ప్రతి ఏడాది శీతాకాలం రాగానే ఎక్కడి నుండో గిజిగాళ్లు 20 గల చెట్టుకు చేరుకుంటాయి. గూళ్ళను అల్లుతుంటాయి. ఆ గూళ్లలోనే గుడ్లు పెట్టి పిల్లను కని ఈ గూళ్ళలోనే సీతాకాలం వెల్లేదాకా ఉంటాయి. చలి కాపాడేందుకు గూళ్ళను మెత్తటి అల్లికగా అల్లుతాయి. వెచ్చదనా న్ని ఇచ్చే విదంగా రూపొందిస్తాయి. తాడ్వాయి మండలం కాటాపు రం గ్రామం సమీపాన ఊరకుంట చెరువు ఉంటుంది. దీనిలో పచ్చని పూల తీగలు పచ్చిక బయల్ల వలే నాచు అల్లుకుని ఉంటుంది. నిండు కుండ వలే నీటితో నిండుకుంటుంది. చల్లటి ఆహ్లాదాన్ని పక్షులకు అనుకూలంగా ఉంటుం ది. .జూపాక సమ్మయ్యకు చెందిన ఇల్లు ఈ కుంటకు పక్కనే ఉంది. ఈ గిజిగాడు గూళ్ళను పరిశీలిస్తుంటాడని తెలిపాడు.

దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జాగ్రఫీ

1. కిందివాటిలో ట్రిపియన్ నైసర్గిక స్వరూపంగా దేన్ని అభివర్ణిస్తారు?
1) దక్కన్ పీఠభూమి
2) ఉత్తర మైదానాలు
3) పశ్చిమ కనుమలు
4) తూర్పు కనుమలు

2. హరిశ్చంద్ర కొండలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) ఛత్తీస్‌గఢ్ 4) అసోం

3. కిందివాటిలో సరికాని జత ఏది?
1) అజంతా గుహలు - మహారాష్ట్ర
2) బాబుబుడాన్ కొండలు - అసోం
3) పళని కొండలు - తమిళనాడు
4) వావుల్‌మలై శిఖరం - కర్ణాటక

4. నీలగిరి కొండల్లో ఎత్తైన శిఖరం ఏది?
1) అనైముడి 2) ఉదకమండలం
3) దొడబెట్ట 4) కల్సూభాయ్

5. పశ్చిమ కనుమలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?
1) ఇవి ఉత్తరాన తపతి నది నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్నాయి
2) తూర్పు కనుమలతో పోలిస్తే వీటి ఎత్తు తక్కువ
3) ఇవి పీఠభూమి వైపు కంటే అరేబియా సముద్రం వైపు అధికంగా వాలి ఉంటాయి
4) ఇవి సుమారు 1600 కి.మీ. పొడవు విస్తరించి ఉన్నాయి

6. జీవవైవిధ్య ప్రాంతమైన 'సైలెంట్ వ్యాలీ' ఏ రాష్ట్రంలో ఉంది?
1) కేరళ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) పశ్చిమ బెంగాల్

7. దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) గోవా 4) కర్ణాటక

8. దిల్వారా దేవాలయం ఏ పర్వతాల్లో ఉంది?
1) వింధ్య పర్వతాలు
2) సాత్పూర పర్వతాలు
3) సహ్యాద్రి పర్వతాలు
4) ఆరావళి పర్వతాలు

9. పశ్చిమ కనుమల్లో, ద్వీపకల్ప పీఠభూమిలో అతి ఎత్తైన శిఖరం ఏది?
1) గురుశికార్ 2) అనైముడి
3) సారమతి 4) దూప్‌గఢ్

10. అనైముడి శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
1) కర్ణాటక 2) కేరళ
3) తమిళనాడు 4)మహారాష్ట్ర

11. పర్వతాలు, ఎత్తైన శిఖరాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత ఏది?
1) ఆరావళీ పర్వతాలు - గురుశికార్
2) అన్నామలై కొండలు - అనైముడి
3) సాత్పూర శ్రేణులు - దూప్‌గఢ్
4) రాజమహల్ కొండలు - సారమతి

12. సాత్పూర శ్రేణులు ఏయే నదుల మధ్య విస్తరించి ఉన్నాయి?
1) నర్మద, సోన్ 2) నర్మద, తపతి
3) నర్మద, చంబల్ 4) తపతి, చంబల్

13. గ్రానరీ ఆఫ్ కేరళ అని పిలిచే కనుమ ఏది?
1) బోర్ ఘాట్ 2) థాల్ ఘాట్
3) బాల్ ఘాట్ 4) పాల్ ఘాట్

14. కొడైకెనాల్ వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
1) పళని కొండలు
2) నీలగిరి కొండలు
3) అన్నామలై కొండలు
4) ఇలైమలై కొండలు

15. వింధ్య పర్వతాలు, సాత్పూర పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) తపతి 2) నర్మద
3) సోన్ 4) చంబల్

16. సాత్పూర, అంజతా పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) తపతి 2) నర్మద
3) సబర్మతి 4) గోదావరి

17. మౌంట్ అబూ వేసవి విడిది కేంద్రం ఏ పర్వతాల్లో ఉంది?
1) సాత్పూర పర్వతాలు
2) వింధ్య పర్వతాలు
3) సహ్యాద్రి పర్వతాలు
4) ఆరావళి పర్వతాలు

18. రూఫ్ ఆఫ్ ది సౌత్ అని ఏ రాష్ట్రాన్ని పిలుస్తారు?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) ఛత్తీస్‌గఢ్ 4) కర్ణాటక

19. భారతదేశాన్ని ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించే పర్వత శ్రేణులేవి?
1) ఆరావళి పర్వతాలు
2) పశ్చిమ కనుమలు
3) వింధ్య, సాత్పూర పర్వతాలు
4) సహ్యాద్రి పర్వతాలు

20. క్వీన్ ఆఫ్ హిల్‌స్టేషన్స్ అని దేన్ని పిలుస్తారు?
1) మౌంట్ అబూ 2) ఊటీ
3) కొడైకెనాల్ 4) పచ్‌మరి

21. పచ్‌మరి వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
1) మహాదేవ్ కొండలు
2) కైమోర్ శ్రేణులు
3) రాజమహల్ కొండలు
4) పళని కొండలు

22. పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు ఎక్కడ కలుసుకుంటాయి?
1) కార్డమమ్ 2) షవరాయ్
3) పళని 4) నీలగిరి

23. మైకాల్ పర్వత శ్రేణి ఎక్కడ వ్యాపించి ఉంది?
1) రాజస్థాన్ 2) తమిళనాడు
3) హరియాణా 4) ఛత్తీస్‌గఢ్

24. భారత ద్వీపకల్పంలో సహ్యాద్రి పర్వత శ్రేణి అని పిలిచే పర్వత శ్రేణి ఏది?
1) పశ్చిమ కనుమలు
2) నీలగిరి పర్వతాలు
3) తూర్పు కనుమలు
4) సాత్పూర పర్వతాలు

25. షవరాయ్ పర్వతాలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
1) కేరళ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) గుజరాత్

26. హిమాలయ పర్వత వ్యవస్థ ఏ యుగానికి చెందింది?
1) పూర్వ కేంబ్రియన్
2) పేలియోజోయిక్
3) మీసోజోయిక్ 4) టెర్షియరీ

27. ఉత్కళ మైదానంలో ఉన్న ప్రముఖ డెల్టా ఏది?
1) పెన్నా 2) కావేరి
3) మహానది 4) గంగానది

28. జతపరచండి

తీరం	రాష్ట్రం
i. సర్కార్ తీరం	a. పశ్చిమ బెంగాల్
ii. వంగ తీరం	b. ఒడిశా
iii. కోరమాండల్ తీరం	c. ఆంధ్రప్రదేశ్
iv. ఉత్కళ తీరం	d. తమిళనాడు

1) i-b, ii-c, iii-d, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-c, ii-a, iii-b, iv-d
4) i-c, ii-a, iii-d, iv-b

29. దివైర్, దేసూరి, పిప్లిఘాట్ తదితర కనుమలు ఏ పర్వత శ్రేణుల్లో ఉన్నాయి?
1) పశ్చిమ కనుమలు
2) తూర్పు కనుమలు
3) ఆరావళీ పర్వతాలు
4) వింధ్య, సాత్పూర పర్వతాలు

30. థాల్ ఘాట్, బోర్ ఘాట్, పాల్ ఘాట్ తదితర కనుమలు ఏ పర్వతాల్లో ఉన్నాయి?
1) వింధ్య పర్వతాలు
2) సాత్పూర శ్రేణులు
3) పశ్చిమ కనుమలు
4) తూర్పు కనుమలు

31. కల్సూభాయ్ శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) కేరళ
3) కర్ణాటక 4) తమిళనాడు

32. కేరళలో నీలగిరి కొండల తర్వాత విస్తరించి ఉన్న పశ్చిమ కనుమలను ఏమంటారు?
1) బూబు బుడాన్ కొండలు
2) ఇలైమలై పర్వతాలు
3) పంచమలై కొండలు
4) కైమూర్ పర్వత శ్రేణి

33. కిందివాటిలో అతిపురాతన ముడుత పర్వతాలేవి?
1) హిమాలయాలు
2) ఆరావళి పర్వతాలు
3) పశ్చిమ కనుమలు
4) వింధ్య పర్వతాలు

34. గౌరీశంకర్ శిఖరం ఏ పర్వతాల్లో ఉంది?
1) హిమాలయాలు
2) సహ్యాద్రి పర్వతాలు
3) తూర్పు కనుమలు
4) సాత్పూర పర్వతాలు

35. భారతదేశంలోనే ఎత్తైన జోగ్/జొరసొప్పా జలపాతం ఏ నదిపై ఉంది?
1) కావేరి నది 2) శివ సముద్రం
3) జోగ్ నది 4) శరావతి

36. తూర్పు కనుమలు ఏ శిలలతో ఏర్పడ్డాయి?
1) బసాల్ట్, నీస్ 2) గ్రానైట్, బసాల్ట్
3) ఖొండాలైట్, షిస్ట్
4) ఖొండాలైట్, చార్నోకైట్

37. కిందివాటిలో సరికాని జత ఏది?
1) మెరీనా బీచ్ - తమిళనాడు
2) కోవలం బీచ్ - కేరళ
3) మైపాడు బీచ్ - ఆంధ్రప్రదేశ్
4) గంగాసాగర్ బీచ్ - గుజరాత్

38. కిందివాటిలో తమిళనాడుకు చెందని కొండలేవి?
1) జువ్వాది కొండలు
2) మైకాల్ పర్వతాలు
3) గొండుమలై కొండలు
4) పంచమలై కొండలు

39. కేరళలోని తీరాన్ని ఏమంటారు?
1) కెనరా తీరం 2) కొంకణ్ తీరం
3) మలబార్ తీరం 4) చోళ తీరం

40. అష్టముడి, వెంబనాడ్ సరస్సులు ఏ తీరంలో ఉన్నాయి?
1) కోరమండల్ 2) కొంకణ్
3) మలబార్ 4) వంగ

41. ఆటుపోటులకు ప్రసిద్ధి చెందిన మైదానం?
1) ఉత్కళ మైదానం
2) గుజరాత్ మైదానం
3) కొంకణ్ మైదానం
4) కేరళ మైదానం

42. మహారాష్ట్రలోని తీర మైదానాన్ని ఏమని పిలుస్తారు?
1) మలబార్ మైదానం
2) వంగ మైదానం
3) కొంకణ్ మైదానం
4) రాణ్ ఆఫ్ కచ్ మైదానం

43. లాగూన్‌లు, కాయల్స్‌కు ప్రసిద్ధి చెందిన తీరం ఏది?
1) మలబార్ తీరం 2) ఉత్కళ తీరం
3) కొంకణ్ తీరం 4) వంగ తీరం

44. దక్కన్ పీఠభూమికి, కొంకణ్ మైదానానికి మధ్య ఉన్న ముఖ్యమైన దారులేవి?
1) థాల్‌ఘాట్, పాల్‌ఘాట్
2) పాల్‌ఘాట్, పెన్‌కోట్లై ఖాళీ ప్రదేశం
3) పాల్‌ఘాట్, బోర్‌ఘాట్
4) బోర్‌ఘాట్, థాల్‌ఘాట్

45. మహారాష్ట్రలో అతి ఎత్తైన గిరి విహార స్థలం ఏది?
1) పంచ్‌గని 2) మహాబలేశ్వర్
3) మతేరాన్ 4) చికల్‌ధానా

46. మలబార్ తీరంలోని వెనుక జలాలను ఏమని పిలుస్తారు?
1) కొర్స్ 2) థరియన్
3) కాయల్స్ 4) కోస్

47. కళింగ తీరమైదానం ఏ రాష్ట్రంలో విస్తరించి ఉంది?
1) పశ్చిమ బెంగాల్ 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) కర్ణాటక

48. కిందివాటిలో తూర్పు కనుమలకు చెందని కొండలేవి?
1) పంచమలై కొండలు
2) షెవరాయ్ కొండలు
3) పాలకొండలు 4) పళని కొండలు

49. నిమజ్జిత తీరం అని దేన్ని పిలుస్తారు?
1) రాణ్ ఆఫ్ కచ్ తీరం
2) కోరమండల్ తీరం
3) మలబార్ తీరం 4) కొంకణ్ తీరం

50. బసాల్ట్ నేలలకు ప్రసిద్ధి చెందిన తీర మైదానం ఏది?
1) కొంకణ్ మైదానం
2) కెనరా మైదానం
3) మలబార్ మైదానం
4) వంగ మైదానం

51. యాలకుల కొండలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
1) కర్ణాటక 2) గోవా
3) కేరళ 4) మహారాష్ట్ర

52. పశ్చిమ కనుమలు.. నీలగిరి కొండలను ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) గూడూరు 2) గుడలూరు
3) కొడైకెనాల్ 4) కన్యాకుమారి

సమాధానాలు

1) 3;	2) 1;	3) 2;	4) 3;
5) 2;	6) 1;	7) 4;	8) 4;
9) 2;	10) 2;	11) 4;	12) 2;
13) 4;	14) 1;	15) 2;	16) 1;
17) 4;	18) 4;	19) 3;	20) 2;
21) 1;	22) 4;	23) 4;	24) 1;
25) 3;	26) 4;	27) 3;	28) 4;
29) 3;	30) 3;	31) 1;	32) 2;
33) 2;	34) 1;	35) 4;	36) 4;
37) 4;	38) 2;	39) 3;	40) 3;
41) 2;	42) 3;	43) 1;	44) 4;
45) 2;	46) 3;	47) 3;	48) 4;
49) 3;	50) 1;	51) 3;	52) 2.

ప్రవేశాలు

బిట్‌శాట్ - 2018

దేశంలోనే ప్రతిష్టాత్మక విద్యా సంస్థ.. బిట్స్ పిలానీ 2018లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే బిట్‌శాట్-2018కి ప్రకటన విడుదల చేసింది.

- **కోర్సులు:** బీఈ (కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ.
- అర్హత: 60 శాతం అగ్రిగేట్ మార్కులతో ఇంటర్మీడియెట్ ఎంపీసీ/10+2 ఉత్తీర్ణత. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో ప్రతి సబ్జెక్టులో 50 శాతం మార్కులు రావాలి.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తు రుసుం: రూ.2750 (మహిళలకు రూ.2250)
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 13, 2018
- వెబ్‌సైట్: www.bitsadmission.com

ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?

1. **2017 జూలై 13న చైనాకు చెందిన మానవ హక్కుల కార్యకర్త లియు జియవోబో మరణించారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఏ సంవత్సరంలో లభించింది?**
   1) 2008 2) 2009
   3) 2010 4) 2011
2. **2017 జూలైలో 18వ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా) అవార్డుల ఉత్సవాన్ని ఏ నగరంలో నిర్వహించారు?**
   1) మాడ్రిడ్ 2) న్యూయార్క్
   3) టోరాంటో 4) దుబాయ్
3. **2017 జూలై 15న ప్రతిష్టాత్మక వింబుల్డన్ మహిళల సింగిల్స్ టెన్నిస్ టైటిల్‌ను కైవసం చేసుకున్న క్రీడాకారిణి ఎవరు?**
   1) వీనస్ విలియమ్స్
   2) ఏంజెలిక్ కెర్బర్
   3) గార్బిన్ ముగురుజా
   4) కరోలిన్ వోజ్నియాకి
4. **2017 మార్చిలో 'సెంటర్స్ ఫర్ మెడికేర్ అండ్ మెడికెయిడ్ సర్వీసెస్'కు సారథిగా నియమితురాలైన భారతీయ అమెరికన్ ఎవరు?**
   1) అంజలి త్రిపాఠి 2) టీనా షా
   3) ప్రమీలా జయపాల్ 4) సీమా వర్మ
5. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?
   1) మార్చి 12 2) మార్చి 15
   3) ఏప్రిల్ 12 4) ఏప్రిల్ 15
6. గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు (2016)కు ఏ దర్శకుడిని ఎంపిక చేశారు?
   1) రామ్ మధ్వానీ 2) రామ్‌రెడ్డి
   3) హేమంత్‌రావు
   4) రాజేంద్రసింగ్ బాబు
7. **2017 మార్చిలో అమెరికాలో ప్రతిష్టాత్మక 'రీజెనెరాన్ సైన్స్ టాలెంట్ సెర్చ్' పోటీలో మొదటి స్థానంలో నిలిచిన భారతీయ అమెరికన్ టీనేజర్ ఎవరు?**
   1) ఇంద్రాణి దాస్ 2) అర్జున్ రమణి
   3) అర్చనా వర్మ 4) బృందా మదన్
8. కిందివాటిలో ప్రస్తుతం ఏ దేశానికి మహిళా ప్రధానమంత్రి లేరు?
   1) నార్వే 2) బంగ్లాదేశ్
   3) యునైటెడ్ కింగ్‌డమ్
   4) నెదర్లాండ్స్
9. బ్రిటన్‌కు చెందిన 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్ఈ)' 2017కు ప్రకటించిన ఉత్తమ యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో 8వ ర్యాంక్ సాధించిన భారత విద్యా సంస్థ ఏది?
   1) భారతీయార్ యూనివర్సిటీ - కోయంబత్తూర్
   2) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు
   3) జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీ
   4) విశ్వభారతి యూనివర్సిటీ - కోల్‌కతా
10. ప్రపంచ మూత్రపిండాల దినోత్సవాన్ని (వరల్డ్ కిడ్నీ డే) ఏ రోజున నిర్వహిస్తారు?
    1) జనవరి రెండో గురువారం
    2) ఫిబ్రవరి రెండో గురువారం
    3) మార్చి రెండో గురువారం
    4) ఏప్రిల్ రెండో గురువారం
11. **ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**
    1) సుభాష్ గార్గ్ 2) శక్తికాంత దాస్
    3) మైకేల్ పాత్రా 4) బి.పి.కనుంగో
12. **భారత ప్రభుత్వం.. బ్రిటిష్ విధానానికి అనుగుణంగా ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సరాన్ని ఎప్పుడు ఆమోదించింది?**
    1) 1857 2) 1867
    3) 1877 4) 1887
13. **కోర్టు ధిక్కార కేసులో జస్టిస్ సీఎస్ కర్ణన్‌కు సుప్రీంకోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఆయన ఏ హైకోర్టుకు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు?**
    1) ఢిల్లీ హైకోర్టు 2) కలకత్తా హైకోర్టు
    3) పాట్నా హైకోర్టు
    4) గుజరాత్ హైకోర్టు
14. ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సర విధానానికి స్వస్తి పలికి, జనవరి - డిసెంబర్ ఆర్థిక సంవత్సరానికి మారాలని సూచించిన ఆర్థిక వ్యవహారాల స్థాయి సంఘానికి నేతృత్వం వహించిందెవరు?
    1) మల్లికార్జున్ ఖర్గే 2) పి.చిదంబరం
    3) సచిన్ పైలట్ 4) వీరప్ప మొయిలీ
15. **న్యూయార్క్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ వేసిన ఏ చిత్రం రూ.11 కోట్లకు అమ్ముడుపోయింది?**
    1) శకుంతల 2) అహల్య
    3) దమయంతి 4) సరస్వతి



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
కరెంట్ అఫైర్స్

16. మార్టిన్ లండ్‌స్టెడ్ ఏ కంపెనీకి ప్రెసిడెంట్, సీఈవోగా ఉన్నారు?
    1) ఫోర్డ్ 2) వోల్వో
    3) జనరల్ మోటార్స్ 4) టయోటా
17. ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) నివేదిక ప్రకారం ప్రపంచంలో నివాసయోగ్యమైన అత్యంత చౌక నగరం?
    1) ఆల్మటి, కజకిస్థాన్
    2) లాగోస్, నైజీరియా
    3) కరాచీ, పాకిస్థాన్
    4) బుకారెస్ట్, రుమేనియా
18 ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ సర్వే ప్రకారం భారత్‌లో అత్యంత చౌక అయిన నగరం ఏది?
    1) చెన్నై 2) ముంబై
    3) బెంగళూరు 4) న్యూఢిల్లీ
19. ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?
    1) హాంగ్‌కాంగ్ 2) సింగపూర్
    3) జ్యూరిచ్ 4) కోపెన్‌హాగెన్
20. భారత్‌లో పర్యటించిన షౌకతాలీ సోధున్ ఏ దేశానికి ఉప ప్రధానమంత్రి
    1) అజర్‌బైజాన్ 2) మాల్దీవులు
    3) ఆర్మీనియా 4) మారిషస్
21. ప్రముఖ బహుళజాతి ఉత్పత్తి సంస్థ వోల్వో ఏ దేశానికి చెందింది?
    1) స్వీడన్ 2) నార్వే
    3) నెదర్లాండ్స్ 4) జర్మనీ
22. కె.సి.కె అంతర్జాతీయ అవార్డులను ఏ రంగంలో విశిష్ట కృషి చేసినవారికి ప్రదానం చేస్తారు?
    1) చలనచిత్ర రంగం 2) పత్రికా రంగం
    3) సామాజిక సేవ 4) ప్రజా సేవ
23. ఫోర్బ్స్ 'ప్రపంచ బిలియనీర్లు - 2017' జాబితాలో ముకేశ్ అంబానీకి ఏ స్థానం లభించింది?
    1) 31 2) 41 3) 33 4) 43
24. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో రెండో స్థానాన్ని పొందిన వారెన్ బఫెట్ ఏ సంస్థకు అధిపతి?
    1) అమెజాన్ 2) ఒరాకిల్
    3) వెరైజాన్ 4) బెర్క్‌షైర్ హతవే
25. ఫార్చ్యూన్ 'ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల' జాబితాలో 26వ స్థానం దక్కించుకున్న భారతీయ మహిళ ఎవరు? (ఈ జాబితాను 2017, మార్చిలో విడుదల చేశారు)
    1) కిరణ్ మజుందార్ షా
    2) చందా కొశ్చర్
    3) సావిత్రి జిందాల్
    4) అరుంధతీ భట్టాచార్య
26. ఫార్చ్యూన్ ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల జాబితాలో అగ్రస్థానం ఎవరికి లభించింది?
    1) థియో ఎప్‌స్టిన్ 2) జాక్ మా
    3) పోప్ ఫ్రాన్సిస్ 4) మెలిందా గేట్స్
27. ఇంటర్నెట్ సంస్థ టికోనా నెట్‌వర్క్స్‌కు చెందిన 4జీ వ్యాపారాన్ని రూ.1600 కోట్లకు కొనుగోలు చేసిన సంస్థ ఏది?
    1) వొడాఫోన్ 2) ఎయిర్‌టెల్
    3) రిలయన్స్ జియో 4) బీఎస్ఎన్ఎల్
28. 'స్టేట్ ఆఫ్ ది ఇయర్' పురస్కారాన్ని ప్రముఖ టీవీ చానల్ 'సీఎన్‌బీసీ టీవీ18' ఏ రాష్ట్రానికి ప్రదానం చేసింది?
    1) మహారాష్ట్ర 2) తెలంగాణ
    3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్
29. 2017 మార్చి 28, 29 తేదీల్లో జీ-20 ఫ్రేమ్‌వర్క్ వర్కింగ్ గ్రూప్ (ఎఫ్‌డబ్ల్యూజీ) సమావేశాలకు ఆతిథ్యమిచ్చిన నగరం ఏది?
    1) పనాజీ 2) న్యూఢిల్లీ
    3) వారణాసి 4) భోపాల్
30. 2017 మార్చిలో అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ మ్యాగజైన్ 'బ్యారన్స్', వరల్డ్ 30 బెస్ట్ సీఈవోల జాబితాను విడుదల చేసింది. దీనిలో చోటు దక్కించుకున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎండీ ఎవరు?
    1) దీపక్ పరేఖ్ 2) రానా కపూర్
    3) ఆదిత్య పూరి 4) దీపక్ మిశ్రా
31. భారత క్రికెట్ జట్టు బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీని ఏ దేశాన్ని ఓడించి కైవసం చేసుకుంది?
    1) వెస్టిండీస్ 2) ఇంగ్లండ్
    3) న్యూజిలాండ్ 4) ఆస్ట్రేలియా

సమాధానాలు

1) 3; 2) 2; 3) 3; 4) 4;
5) 2; 6) 3; 7) 1; 8) 4;
9) 2; 10) 3; 11) 4; 12) 2;
13) 2; 14) 4; 15) 3; 16) 2;
17) 1; 18) 3; 19) 2; 20) 4;
21) 1; 22) 2; 23) 3; 24) 4;
25) 4; 26) 1; 27) 2; 28) 4;
29) 3; 30) 3; 31) 4

జీ-20

ప్రపంచంలోని 20 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల కూటమే జీ-20 లేదా గ్రూప్ ఆఫ్ ట్వంటీ 20. ఇది 1999లో ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశంగా ఏర్పడింది. అయితే 2008లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం తర్వాత ఇది దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుగా రూపాంతరం చెందింది. ఈ వేదికలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని ముఖ్యమైన అంశాలను చర్చిస్తారు. జీ-20లో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశాలతోపాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ) సంస్థకు కూడా సభ్యత్వం ఉంది. జీ-20 దేశాలు.. ప్రపంచంలో మూడింట రెండింతల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ జీడీపీలో 85 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం వాటా కలిగి ఉన్నాయి. జీ-20 తొలి శిఖరాగ్ర సదస్సును 2008 నవంబర్‌లో అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సి.లో నిర్వహించారు.

12వ జీ-20 సదస్సు

12వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2017 జూలై 7, 8 తేదీల్లో జర్మనీలోని హాంబర్గ్ నగరంలో నిర్వహించారు.



ఈ సదస్సుకు సౌదీ అరేబియా రాజు సల్మాన్ మినహా మిగతా సభ్యదేశాల దేశాధినేతలు లేదా ప్రభుత్వ నేతల హాజరయ్యారు. సౌదీ అరేబియా తరఫున ఆ దేశ మంత్రి ఇబ్రహీం అబ్దుల్ అజీజ్ అల్ - అసఫ్ పాల్గొన్నారు. సభ్యదేశాల నాయకులతోపాటు గినియా, నెదర్లాండ్స్, నార్వే, సెనెగల్, సింగపూర్, స్పెయిన్, స్విట్జర్లాండ్, వియత్నాం దేశాల నేతలు కూడా అతిథులుగా పాల్గొన్నారు. పలు అంతర్జాతీయ సంస్థల అధిపతులు కూడా హాంబర్గ్ సదస్సులో పాల్గొనడం విశేషం. వీరిలో ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఆహార వ్యవసాయ సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థల అధిపతులున్నారు.

హాంబర్గ్ సదస్సులో నేతలు ప్రధానంగా ఉగ్రవాదంపై చర్చించారు. ఉగ్రవాద స్థావరాలను సమూలంగా నిర్మించాలని, వాటికి నిధులు, ఆయుధాల సరఫరాను కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని, నిఘా వర్గాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ఉగ్రవాదంపై తన గళాన్ని వినిపించారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న దేశాలపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాద నిర్మూలన కోసం మోదీ 11 అంశాల కార్యాచరణ అజెండాను సదస్సులో ప్రతిపాదించారు.

ఉగ్రవాద వ్యతిరేక పోరాటంతోపాటు వాతావరణ మార్పులు, ప్రపంచ వాణిజ్యం, వలసల సమస్య, పెట్టుబడులు తదితర కీలకాంశాలపై సభ్యదేశాల నేతలు చర్చించారు. వాతావరణమార్పులు తప్ప మిగిలిన కీలకాంశాలపై సభ్యదేశాలు ఏకాభిప్రాయాన్ని సాధించగలిగాయి. వాతావరణ మార్పులపై కుదిరిన పారిస్ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. హాంబర్గ్ జీ-20 సదస్సు సందర్భంగా ఐదు బ్రిక్స్ దేశాధినేతల అనధికార సమావేశం కూడా జరిగింది. ఈ సందర్భంగానే ప్రధాని మోదీ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలుసుకున్నారు. సదస్సుకు హాజరైన వివిధ దేశాధినేతలతో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు కూడా జరిపారు.

జీ-20 సదస్సులు

సంవత్సరం	ఆతిథ్య నగరం	దేశం
2008 నవంబర్	వాషింగ్టన్ డిసి	అమెరికా
2009 ఏప్రిల్	లండన్	యూకే
2009 సెప్టెంబర్	పిట్స్‌బర్గ్	అమెరికా
2010 జూన్	టోరంటో	కెనడా
2010 నవంబర్	సియోల్	దక్షిణ కొరియా
2011 నవంబర్	కేన్స్	ఫ్రాన్స్
2012 జూన్	లాస్‌కబోస్	మెక్సికో
2013 సెప్టెంబర్	సెయింట్‌పీటర్స్‌బర్గ్	రష్యా
2014 నవంబర్	బ్రిస్బేన్	ఆస్ట్రేలియా
2015 నవంబర్	అంతాల్యా	టర్కీ
2016 సెప్టెంబర్	హాంగ్‌జూ	చైనా
2017 జూలై	హాంబర్గ్	జర్మనీ

13వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2018లో అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో నిర్వహించనున్నారు.

టేకులపల్లి ఎస్ఐ మురళికి సీఐగా పదోన్నతి



సిఐగా పదోన్నతి పొందిన మురళి

టేకులపల్లి, డిసెంబర్ 31, మనంన్యూస్: టేకులపల్లి ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ఒడ్డెపల్లి మురళికి సిఐగా పదోన్నతి లభించింది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు అందాయి. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని పలు మండలాల్లో విధులు నిర్వహించిన ఆయన జూలై 22న టేకులపల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఆరు నెలల కాలంలోనే సిఐ ప్రమోషన్ పొందారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఆయన కృషి చేశారు. కేసుల సత్వర పరిష్కారానికి, గ్రామాల్లో ప్రజలను మూఢ నమ్మకాలు, దొంగతనాలపట్ల అప్రమత్తం చేసి చైతన్యవంతులను చేశారు. సిఐగా ఆదిలాబాద్ వెళ్లినున్న ఆయనను పలువురు కలిసి శుభాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన లక్కినేని



జడ్పిటిసి లక్కినేని
సురేందర్‌రావు

టేకులపల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్: టేకులపల్లి జడ్పిటిసి సభ్యులు లక్కినేని సురేందర్‌రావు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త సంవత్సరం కూడా అందరికి శుభాలు కలగాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాలు సుఖ సంతోషాలతో జీవించాలని అనుకున్న లక్ష్యాలన్ని చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సాయంతో మండల అభివృద్ధికి పునరంకితం అవుతానని లక్కినేని అన్నారు.

కోక్యతండలో ఆలయ నిర్మాణా కమిటీ ఏర్పాటు



ఆలయ నిర్మాణ కమిటి ఏర్పాటు

టేకులపల్లి, డిసెంబర్ 31, మనంన్యూస్: మండలంలోని కోక్యతండా గ్రామంలో ఆలయ నిర్మాణం కోసం ఆదివారం నూతన కమిటిని ఏర్పాటు చేసుకొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటిలో చైర్మన్ తేజావత్ పీక్యానాయక్, బానోతు శంకర్‌నాయక్, అజ్మీర రమేష్‌నాయక్, వైస్‌చైర్మన్, మోహన్‌లాల్, బాలు, దాసు, శంకర్, సెక్రటరిగా రామోజి, రాములు, పుల్‌సింగ్, లక్ష్మణ్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కన్నీటితో వీడ్కోలు



భౌతికాయానికి పూలమాల వేస్తున్న సాబీర్‌పాష

అశ్వాపల్లి, డిసెంబర్31, మనం: రోడ్డు ప్రమాదంతో మృతిచెందిన గౌరిశెట్టి విక్టరి సాయిరాం అంత్యక్రియలు ఆదివారం బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు మధ్యన అశ్రునయనాలతో వీడ్కోలు పలికారు. పరామర్శించిన సాబీర్‌పాష సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాష గౌరిశెట్టి విక్టరి సాయిరాం మృతదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అతని ఆత్మకు శాంతి కలగాలన్నారు. అనంతరం సాయిరాం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ఘోరానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

లక్ష్యానికి మించిన బొగ్గు ఉత్పత్తి

టేకులపల్లి, డిసెంబర్31, మనంన్యూస్; ఇల్లందు ఏరియా లక్ష్యన్ని మించిన బొగ్గు ఉత్పత్తి సింగరేణి సాధించిందని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం టేకులపల్లిలో సింగరేణి కాలనిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాటాడారు. ఇల్లందు ఏరియాలో 2017 ఏప్రిల్ నుండి డిసెంబర్ 30 తేది వరకు 9 నెలల కాలంలో 4.17 వేల టన్నులు బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగ దానిలో 4.71 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి 113 శాతం ముందుందని అన్నారు. కోయగూడెం ఓసి2 లోని ఫిట్1 లో 2.26వేల బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అందులో 2లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి 89శాతం ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇల్లందు లోని 21 ఇంక్లైన్ ఏరియాలో లక్ష్యం లేని ఉత్పత్తి 0.06 శాతం టన్నుల సాధించి జేకే5 ఓసిలో 1.80వేల టన్నుల లక్ష్యం అందంగా 2.63 వేల టన్నుల బొగ్గు సాధించి 139 శాతం నమోదు అయినట్లు తెలిపారు. డిసెంబర్ 29వ తేది వరకు 3.32 వేల టన్నులు బొగ్గు రోడ్డు ద్వార 1.77 టన్ను లు రవాణా జరిగినట్లు తెలిపారు. మొత్తం 5.09 వేల టన్నుల రవాణా జరిగినట్లు తెలిపారు. కోయగూడెం ఓపెన్ కాస్ట్‌లో చుట్టుప్రక్కల గ్రామాలో మోబైల్‌క్యాంప్ ఏర్పాటు చేసి 5350 మందికి వైద్య అందినట్లు తెలిపారు. సింగరేణి సేవ కమిటి ద్వార యువకులకు యోగ, టైలరింగ్, డ్రైవింగ్ తదితర కోర్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏదిఏమైనా కోయగూడెం ఓసి ఇల్లందు ఏరియా కు తలమానికం అవుదుందన్నారు. అనంతరం 2018 క్యాలెండర్, డైరిలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ప్రాజెక్ట్ అధికారి కాకరు వేణుగోపాల్, లక్ష్మీనారయణ, గిరిదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఇల్లందు ఏరియా జీఎం లక్ష్మీనారాయణ

కోయరంగాపురంలో మంచినీటికి కటకట

- వీధిలైట్లు లేక చీకటిలో గ్రామ ప్రజలు
- అవసరాలకు వాడు కుంటున్న కాలువ నీరు

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్31 మనంన్యూస్: మండలంలోని ఏజెన్సీ గ్రామమైన కోయరంగాపురం లో మంచినీరు అందక ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.వేల రూపాయిలు హెచ్చించి ట్యాంకులు నిర్మించినా ఫలితం లేకుండా పోయిందని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పక్కనే ఉన్న పెదవాగు ప్రాజెక్టు నీటిని కాలువల ద్వారా విడుదల చేసిన నీటితో అవసరాలకు వాడుకోవడం జరుగుతుందని ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో ఉన్న ఒక్క హ్యాండిల్ బోరుతో గ్రామ ప్రజలు అంతా మంచి నీళ్లు తెచ్చుకొనె సరికి సాయంత్రం వేళ అవుతుందని అన్నారు. కూలి నాలి పనులు చేసుకునే మీము అనేక ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయ్యారు.సాయంత్రం అయ్యేసరికి వీధి దీపాలులేక చీకటిలో ఉంటున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ అందరు పూరిగుడెసెలో నివసిస్తున్నారని అర్హులైన వాళ్లందరికి పక్కా ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇకనైన సంబదిత అధికారులు సమస్యలు పరిష్కరించాలని కోరుకుంటున్నారు.



నిరుపయోగంగా ఉన్న ట్యాంక్



ప్రాజెక్టు కాలువ ద్వారా వచ్చిన నీటితో వాడుకుంటున్న ప్రజలు

ఆర్యవైశ్య నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం



నూతన పాలక వర్గన్ని ప్రమాణ స్వీకారంలో కోపు నరేష్

వైరా డిశంబర్ 31 మనం రూరల్ న్యూస్ : వైరా శ్రీ వాసవి కన్యక పరమేశ్వరీ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య నూతన పాలక వర్గం ప్రమాణాస్వీకారం జరిగింది.ఈ ప్రమాణ స్వీకారానికి కోప్పూరావూరి వెంకట కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిధిగా ఖమ్మం వర్తక సంఘం అధ్యక్షులు కొప్పు నరేష్‌కుమార్ ప్రమాణాస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్యవైశ్యలు కలసి కట్టుగా ఉండి ఆర్థిక అభివృద్ధిని చెందాలన్నారు. కళ్యాణ మండపానికి విరాళం ఇచ్చిన దాత నంబూరి మధుకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, నూకల వాసు, మిట్టపల్లి వినోద్, రాయల నాగేశ్వరరావు, పెనుగోండ ఉపేందర్‌రావు, మిట్టపల్లి శివ, కొదుమూరి భాగ్యలక్ష్మీ, రాయల అన్నపూర్ణ, రాయపూడి రజని, నూకల అన్నపూర్ణ, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, అనుమోలు భాస్కర్‌రావు, మిట్టపల్లి నాగి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

వైరా, డిశంబర్ 31 మనం న్యూస్ : నూతన సంవత్సరం పురస్కరించుకొని ఎన్‌టిఆర్ సేవా కమిటి ఆద్వర్యంలో స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ మండలాధ్యక్షులు చెరుకూరి చలపతి రావు చేతుల మీదుగా క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతనిప్పు హరి కృష్ణ, పోన్నం సాయి కృష్ణ, పోన్న సంతోష్, యేపూరి మురళీ, షేక్ చాంద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

కమ్మ సేవాసంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



పాల్వంచ, డిసెంబర్ 31, మనంన్యూస్: నూతన పంవత్సరం 2018 క్యాలెండర్‌ను కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆ సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కొత్తగూడెం కు చెందిన ప్రముఖ న్యాయవాది వట్టికొండ సురేష్‌బాబు హజరై నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మన సంఘం పలువురికి ఆదర్శంగా నిలిచే పనులు చేపట్టాలని, సమాజ అభివృద్ధిలో భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. సంఘం ఆధ్యక్ష కార్యదర్శులు రావూరి నాగేశ్వరరావు, సామినేని కోటేశ్వరరావు మాట్లాడారు. కమ్మం సంఘం స్థాపించి 20సంవత్సరాలు పూర్తయిందని, గత నాలుగు సంవత్సరాలుగా క్యాలెండరు ఆవిష్కరణలో పలు సేవా కార్యక్రమాలను తమ సంఘం తరపున చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు రాఘవేంద్రరావు, సూర్య దేవర రామరావు, రామలింగేశ్వరరావు, శ్రీనివాస్, చలపతి రావు నెహ్రు, మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విభిన్న కళాకారుల సంఘం జిల్లా కమిటి ఎంపిక



కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31, మనంన్యూస్: తెలంగాణ విభిన్న కళాకారుల సంఘం రాష్ట్ర కమిటి అత్యవసర సమావేశం జరిగింది ఈ సమావేశానికి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మేదర వెంకటముత్యం ముఖ్య అతిథిగా పాల్గొని ఐ.ఎం.ఏ హాల్ లో సంఘ ఆవిర్భావం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటి ఎంపిక ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని కళలకు సంబంధించిన కళాకారులు విధిగా హజరై సభను జయప్రదం చేయలని కోరారు. జిల్లాలోని ప్రజలకు ,అన్ని రకాల కళాకారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాణోత్ రాములు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగింది. నునావత్, హేమ్లా నాయక్, మల్లేష్, లక్ష్మయ్య, బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిస్థలాన్ని ఆక్రమిస్తుండగా అడ్డుకున్న వనమా, అఖిలపక్ష నాయకులు



కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31, మనంన్యూస్: స్థానిక గొల్లగూడెంలోని హర్షత్ రాధి ఇంటి పత్రాలు, ఇంటి నెంబర్, కబ్జి ఉన్నా నివస స్థలాన్ని ప్రభుత్వ మున్సిపాల్ అధికారులు ఇది గవర్న మెంట్ ల్యాండ్ అని ఆదివారం నాడు ఆ స్థలాన్ని స్వాదినపరు చుకోవడానికి స్థలం వద్దకు వచ్చి వారి పనులు మొదలు పెట్టారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు హుటహుటిన స్థలం వద్దకు వచ్చి అఖిలపక్ష నాయకులతో కలసి అధికారులను అడ్డుకొని అదికారులతో చర్చించిన వనమా అఖిల పక్ష నాయకులు, సిపిఐ సాబీర్ పాష, మున్సిపాల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు, శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

కృషి పట్టుదల తోడైతే విజయం సాధించవచ్చు



లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 31, మనంన్యూస్: కృషి పట్టుదల తోడైతే విజయం సాదించవచ్చు అని' పోలీస్ కావాలనే ఇష్టంతో ఉద్యోగం సాధిం చానని అన్నారు. మండల ప్రజలకు తమదైన శైలిలో సేవలను అందిస్తూ ప్రజలనుండి, అధికా రుల నుండి మన్ననలు పొందుతున్నారు. లక్ష్మీదేవి పల్లి మండల ఎస్సైగా భాద్యతలు నిర్వహిస్తున్న ఎస్సై ముత్యం రమేష్ మనంతో అప్యాయంగా మట్లాడారు.

నేను రైతు బిడ్డనే...

సొంత ఊరూ ఆదిలాబాద్ జిల్లా, దండే పల్లి మండలం, నాన్న రాజయ్య, అమ్మ లక్ష్మీ. నాకోసం నాచదువు కోసం ప్రతిక్షణం ఆరాట పడేవారు. మా కుటుంబం అంతా నాన్నగారు చేసే వ్యవసాయం పైనే జీవించేవాళ్లం నేడు నేను ఈ స్థాయిలో వున్నానంటే నా తల్లి దండ్రుల ప్రోత్సా హమే అని అన్నారు.

విద్య, ఉద్యోగం..

దండేపల్లి మండలంలోని రెబ్బనపల్లి గ్రామ ంలో ప్రభుత్వ పాఠశాలలో పరవతరగతి పూర్తి చేశారు. లక్ష్మీ పేటలో ఇంటర్మీడియేట్, మంచి ర్యాలలో డిగ్రీ, ఆదిలాబాద్‌లో బిఈడి పూర్తి చేశాక పోలీస్ ఉద్యోగం పై ఉన్న మక్కువతో 2012 బ్యాచ్ లో ప్రోబేషనరీ ఎస్సైగా జాఫర్ ఘడ్, హన్మకొం డలో మెదటి పోస్టింగ్‌తో ఉద్యోగం చేశాను. జనవరి 14 పినపాక మండలం కరకగూడెం లో ఎస్సైగా భాద్యతలు స్వీకరించినాన్నరు. కరకగూ డెం లోని అనేకమైన సామజిక కార్యక్రమాలో పాల్గొని నడిపించి ప్రజలకు ఎంతో దగ్గరయ్యాన న్నారు. 32నెలలు కరక గూడెం లో పనిచేసి జిల్లా విభజనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,లక్ష్మీదేవి పల్లి మండలం మెదటి పోలీస్ స్టేషన్, మెదటి ఎస్సైగా భాద్యతలు స్వీకరి ంచానన్నారు. సామజిక సేవా చాతకొండ గ్రామాప ంచాయితీలోని ఆనాధా శ్రమానికి నా వంతు సహ యం చేసి నైతిక భాద్యతను నేరవేర్చుకుంటున్నాను. హరిత హార కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రూపకల్పన చేస్తున్నాని ఉన్నతాధికారుల ప్రోత్సాహంతోనే సమస్యలను పరిష్కరించుకుంటు వారి సలహాలను పాటిస్తూ ముదుకు వెళుతున్నానన్నారు. స్టేషన్ పరిధిలో ఉన్న సిబ్బంది సహకారంతో ఈ మధ్య కాలంలో ఒక్క కేసు కూడా పెండింగ్ లేకుండా పరిష్కరించామని సిబ్బంది కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వాహణలో ఫ్రెండ్లి పోలీస్‌గా ప్రజలకు దగ్గర అవుతూన్నారు ఎస్సై రమేష్ తన పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులు వెనువెంటనే పరిష్కరిచడంలో తనకు తనే సాటి 90శాతం సమస్యలు ఎఫ్ఐఆర్ కాకుండానే పరిష్కరించారు. మాటల్లో చురుకుతనం ఉత్సాహం ప్రజలపై ఉన్న మమకారం పోలీస్ ఉద్యోగం పై ఉన్న ఇష్టంతో పనిచేస్తు అధికారులు మన్ననలు పొందుతున్నారు. మండల పిఎస్‌లోని కంప్లైంట్ పై ఒక్క పైరవి కూడ జరగలేదు అనడంలో అతిశయోక్తి లేదు ఎస్సై గా భాద్యతలు చేపట్టడంతోనే పోలీస్ స్టేషన్ యొక్క రూపురేఖలను చక్కగా తీర్చిదిద్ది మొక్కలను పెంచూతు, సిసి కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తు ఏటువంటి నేరాలు, ప్రమాదాలు జరగకుండా ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారు. త్వరలోనే కొంతమంది దాతల ద్వారా కొన్ని కొన్ని ఏరియాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయనున్నామన్నారు.

మట్కా, గుట్కా , పేకాట స్థావరాలపై దాడులు..

మండల పరిధిలో జరుగుతున్న మట్కా,గుట్కా, పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి రిమాండ్‌కు తరలించారు. మరోకసారి ఇటువంటి అక్రమాలకు పాల్పడిన, స్థావరాలను నడిపించిన కఠినచర్యలు తప్పవని హెచ్చారి ంచారు. దిని వలన అనేక కుటుంబాలు బాధలు పడుతున్నాయని వీటికి దూరంగా ఉండటం వల్ల అనేక కుటుంబాలు బాగుపడుతాయని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వారి యొక్క సమస్యలను త్వరగా పరిష్కరించాడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వీరభద్రయ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన కూనంనేని



కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31, మనంన్యూస్: కుల, చేతి వృత్తిదారులు ఐక్యంగా ఉండి పోరాట బాటపడితేనే సమస్య పరిష్కారమవుతాయని మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని కూలీలైన్ బస్తీ వీర భద్రయ్య సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం 2018 సంవత్సర వీర భద్రయ్య సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ప్రత్యేక వృత్తిలేని వీరభద్రయ్య కులస్తుల వెనుకబాటు తనానికి పాలక ప్రభుత్వాలే కారణమన్నారు. సంచారజాతులకు ప్రత్యేక పథ కాలు అమలు చేస్తున్నామని చెపుతున్న పాలకులు అమలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. బిసి అభ్యున్నతికి పాటుపడుతున్నామని చెవుతున్న ప్రభు త్వాలు ప్రత్యేక సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయడంలో ఎందుకు వెనుకాడుతున్నారో సమాదానం చెప్పాలన్నారు. కులాల వారిగా భవనాలకోసం నిధులు మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులు దులుపుకుంటున్నాడేగాని శాస్వత ప్రయో జనాలకోసం బిసిల అభివృద్ధికోసం ఎలాంటి చర్యలు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. వీరభద్రయ్య కుటుంబాల స్థితిగతుల అధ్యయనానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తొలి ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వీరభద్రయ్య కుటుంబాలు ఐక్యంగా ఉండి సామాజికంగా, రాజకీయంగా, ఆర్ధికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాష, మండేవీరహన్మంతరావు, నరాటి ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, కౌన్సిలర్లు, వీరభద్రయ్య సంఘం జిల్లా అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మగుడిలో భక్తుల సందడి



పాల్వంచ, డిసెంబర్ 31, మనంన్యూస్: మండలంలోని కేశవ పురం జగన్నాధ పురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానం ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించు కునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో రద్దీగా మారింది. చుట్టు ప్రక్క ప్రాంతాల వారే కాకుండా , ప్రక్కజిల్లాలనుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసినారు. అన్నప్రాసన, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు తదితర మొక్కులను చెల్లించుకొని తమను చల్లగా చూడాలని వేడుకున్నారు. ట్రాఫిక్‌కు, భక్తులకు అంతరాయం కలగకుండా పోలీసులు పర్యవేక్షించారు.

అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైనది



పాల్వంచ, డిసెంబర్ 31, మనంన్యూస్: అయ్య ప్ప స్వామి దీక్షలు ఎంతో పవి త్రమైనవి కఠినమై నదని మాజీ మంత్రి వనమా వెంక టేశ్వరరావు అన్నారు. స్థానిక బొల్లారి గూడెం లోని రామాల యం ఆవరణలో అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదానం కార్య క్రమాన్ని వనమా ప్రార ంభించారు. ఈ సందర్బంగా వనమా మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష వహించే స్వా ములకు బిక్ష పెట్టడం ఎంతో పుణ్యం అన్నారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అన్నారు. ప్రతి ఒక్కరూ తాము సంపాదించిన దానిలో కొంత దానం చే యాలన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటి అద్యక్షులు కోత్వాల శ్రీనివాసరావు, సత్తె నపల్లి వెంకన్న స్వామి, అజ్మీరా రాందాస్ స్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు.

కొత్తగూడెం నియోజక వర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వనమా



పాల్వంచ, డిసెంబర్ 31, మనంన్యూస్: కొత్త గూడెం నియోజక వర్గం లోని అన్ని వర్గాల ప్రజలకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వ రరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2018 నూతన సంవత్సర ంలో ప్రజలు ఎలాంటి సమస్యలు లేకుండా సుఖసంతోషాలతో జీవి ంచాలన్నారు.అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవుణ్ణి వే డుకున్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవు తుందనికాంగ్రెస్ హయంలో అభివృద్ధి జరుగుతుందని ఆకాంక్షించారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎడవల్లి

పాల్వంచ, డిసెంబర్ 31, మనంన్యూస్: కొత్తగూడెం, పాల్వంచ పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో గడపాలని అన్నారు. ఈ ఏడాది అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని అన్ని శుభలే జరగాలని కోరుకుంటున్నారు.

శాంతి భద్రతల పరిరక్షణే ముఖ్యం : ఎస్సై బాలకృష్ణ



ఎస్సై బాలకృష్ణ దృశ్యం

దుమ్ముగూడెం, డిసెం బర్31, మనం న్యూస్ : శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేస్తామని ఈ నూతన సవంత్సరంలో మండల ప్రజలు ఎటువంటి అల్లర్లు, తగాదాలు పడకు ండా ఉండాలని యువత ఈ విషయంలో అప్రత్తమంగా ఉండాలని ఒక మంచి లక్ష్యం ఎంచుకుని దానిని సాధించే దిశగా యువత కృషి చేయాలని మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థలో ప్రజలకు అందుబాటులో ఉంటామని ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ సంధర్భంగా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సహాయం

బూర్గంపాడ్, డిసెంబర్ 31, మనం న్యూస్: బూర్గంపాడ్‌లో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఎస్‌డి మీరాకు మానవతా వాదులు ఆర్థిక సహాయం ఆదివారం అందించారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక స్థోమత లేకపోవటంతో వైద్యానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న యువత బూర్గంపాడ్ జెడ్‌పిటిసి బట్టా విజయగాంధీకి సమాచారం అందించటంతో అందరూ కలిసి 13,000 రూ. మీరాకు అందజేశారు. కొంత కాలం క్రితం ప్రమాదంలో కొడుకు మరణించటం కూతురికి వివాహం జరిగి అత్తగారింటికి వెళ్లటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు పరిస్థితి గమనించిన డేగల రాజు, రాజా, బజన ప్రసాద్, ఆరిఫ్, మంద ప్రశాంత్, కిషోర్, సారధి, అనీల్, సాగర్, చోటు, వెంకట్, నజీర్‌లు ఈ సహాయానికి చొరవ చూపారు.గ్రామస్తులు వీరిని అభినందించారు.

బాబు క్యాంపు యువత టీఆర్ఎస్‌లో చేరిక

కొత్తగూడెం, డిసెంబర్ 31, మనం న్యూస్: కొత్తగా ఓటు హక్కు పొందిన పలువురు యువకులు ఆదివారం ఎంపి పొంగులేటి క్యాంపు కార్యలయంలో క్యాంపు ఇన్‌చార్జ్ కొదమ సింహం పాండురంగా చార్యులు,టిఆర్ఎస్ యువ నాయకుడు లక్కినేని వెంకట సాయిక్రిష్ణ ఆధ్వర్యంలో చేరారఈ సందర్భంగా కొదమ సింహం మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మెచ్చి యువత పార్టీలో చేరారన్నారు. ఎంపి నిరంతరం ప్రజలలో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడంలో ముందుండటం, ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొనటం చేస్తుండటంతో పలువురు పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన హుస్సేన్, నవీన్, రాజేష్, శ్రావణ్ కుమార్ దుర్గాప్రసాద్ తో పాటుగా 30 కుటుంబాలు సంబంధించిన నాయకులున్నారు.

కార్మికుల నోట్లో మట్టి కొట్టొద్దు

మణుగూరు, డిసెంబరు 31, మనం న్యూస : మధ్యాహ్న భోజన కార్మికుల నోట్ల మట్టి కొట్టే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని సీఐ టీయు జిల్లా కమిటి సభ్యులు బండి రాజేష్ అన్నా రు. స్థానిక సీఐటీయు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజన కార్మికుల ము ఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాక 'అక్షయపాత్ర' కు మొత్తం ఇచ్చి మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించే ప్రయత్నం రాష్ట్ర ప్రభు త్వం చేస్తుందని ఆయన అన్నారు. గత 20 సంవ త్సరాలుగా మధ్యాహ్న భోజన పథకాన్ని కనీస వేతనం లేక రాష్ట్ర ప్రభుత్వానికి చాకిరి చేసారు. తమకి ఏ రోజున పర్మినెంట్ అవుతుందని వారి శ్రమకు తగ్గ ఫలితం లేక పోయిన వారు పనిచే సారన్నారు. 6 నెలలు బిల్లులు రాకపోయినా ఎంత కష్టమైన ఈ పథకాన్ని కొనసాగించారు. మధ్యా హ్న భోజన పథకాన్ని ప్రభుత్వం అక్షయపాత్ర స్వ చ్ఛంద సేవా సంస్థకు అప్పచెప్పే నిర్ణయాన్ని తక్ష ణమే ప్రభుత్వం రద్దు చే యాలని ఆయన డిమాండ్ చేసారు. ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సకాలంలో విద్యార్థులకు పౌష్టికా హారాన్ని అందిస్తున్న కా ర్మికులకు కనీ వేతనాలు పెంచాలని కార్మికులకు ఉపా ది లేకుండా చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభు త్వం సహకరించకాపోతే సంఘ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చ రించారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన కా ర్మికులు మడకం అరుణ, సోలం పద్మ, నైనారపు చంద్రకళ, జహీరాభేగం, లక్ష్మీ, భద్రమ్మ, నర్సమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజేష్

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

భద్రాచలం, డిసెంబర్31, మనం న్యూస్ : భ ద్రాచల గిరిజన అభ్యుదయ భవన్‌లో ఆదివాసీ స ంఘాల సమన్వయ కమిటి జెఎసి ఆధ్వర్యంలో డి విజన స్థాయి సమావేశం ఆదివారం ముర్ల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆదివాసీ సంఘాల జెఎసి చైర్మెన్ నాగేశ్వరరావు మాట్లా డుతూ లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తక్షణ మే తొలగించాలని రాజ్యాంగ బద్ధంగా ఆర్టికల్ 342 ప్రకారం ఎస్టీలుగా గుర్తింపబడ లేదని పార్లమె ంట్‌లో తీర్మానం జరగకుండా ఎస్టీలుగా ఎలా పరి గణిస్తారని రాష్ట్రపతి ఆమోద ముద్ర లేకుండా లం బాడాలు అక్రమంగా చట్టవిరుద్ధంగా 40 సంవ త్సరాలుగా ఆదివాసుల, ఆదిమతెగల రిజర్వేషన్ ఫలాలు, విద్యా ఉద్యోగ, ఉపాధి, రాజకీయ సంక్షే మ పథకాలను దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపి ంచారు. రాజకీయ పార్టీలు ఆదివాసీల ఉద్యమానికి కలిసివచ్చే పాలక పార్టీల పై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం లంబాడాలను ఎస్టీ జాబితా ను ండి తొలగించాలని డిమాండ్ పై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని లేని పక్షంలో ఆదివాసీల ఉద్య మాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ వ్యవ స్థాపక అధ్యక్షులు సోందె వీరయ్య సోడె చలపతి, మడివి నెహ్రూ, ముర్రం వీరభద్రం, ముర్ల రమేష్, సంఘం నాగేశ్వరరావు, జగ్గం పుల్లయ్య. పూనెం కృష్ణ, వీరాస్వామి, మీసాల కృష్ణయ్య, పూనెం రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్‌కు బయోమెట్రిక్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్స్

భద్రాచలం, డిసెంబర్31, మనం న్యూస్ : విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ పొందాలంటే సులభ ప్రక్రియ అందుబాటులోకి వచ్చిందని పెన్షనర్స్ ప్రతి ఏటా నవంబర్, డిసెంబర్ నెలల్లో జీవించి ఉన్నట్లుగా ధృవీకరణ పత్రం ట్రెజరరీ కార్యాలయాలలో బ్యాంకుల్లో విధిగా అంద చేయాలని వీటి కోసం పెన్షనర్స్ ప్రతి సంవత్సరం తీవ్ర కష్టాలు పడుతుంటారని పది పదిహేను రోజుల పాటు గెజిటడ్ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయవల్సి వచ్చేదని కానీ నూతన ప్రక్రియ ద్వారా బయోమెట్రిక్ సిస్టం ద్వారా నమోదు చేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు వచ్చాయని పెన్షనర్స్‌కు అనుకూలంగా ఎట్టి ప్రయాసలు పడకుండా ఉండే నిమిత్తం ఆదివారం పాత ఎల్‌ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోషియేషన్ కార్యాలయంలో బయోమెట్రిక్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్స్ కార్యక్రమం అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ కోటయ్యలు ప్రారంభించారని నమోదు కోసం వచ్చే పెన్షనర్స్ ఆధార్ జిరాక్స్ కాపీ, పిపిఓ నెంబర్ ఐడి కార్డు, బ్యాంకు ఎకౌంట్ నెంబర్, సెల్ ఫోనును తీసుకువచ్చి తన పేరును నమోదు చేసుకోవల్సిందిగా అసోషియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వై మంగయ్య, డి కృష్ణమూర్తి, కెఎస్ఎల్వీ ప్రసాద్, యం యాదగిరి, సుబ్బయ్య, ఆర్ హరినాథ్‌బాబు, దాసు, త్రిమూర్తులు, బద్రినాద్, ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆటా క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాచలం, డిసెంబర్31, మనం న్యూస్ : ఆటా తెలంగాణా 2018 సంవత్సర క్యాలెండర్‌ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జడ్ పి చైర్‌పర్సన్ గడిపల్లి కవిత సమక్షంలో రాష్ట్ర రోడ్డు భవనాల, శిశు సంక్షేమ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆటా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆటా వ్యవస్థాపక అధ్యక్షులు, జాతీయ అధ్యక్షులు బెక్కంటి శ్రీనివాసరావుకు సూచించారు. ఆటా బృంద సభ్యులను మంత్రి వర్యులు ఘనంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో ఆటా కార్యవర్గ సభ్యులు ఎ నరేందర్, కె వరప్రసాద్, డి నాగులు నాయక్, జిల్లా అధ్యక్షులు జి భూషణరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఏఐయస్‌ఎఫ్

జూలూరుపాడు, డిశంబర్ 31: మనం న్యూస్: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐయస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ చాంద్‌పాషా కోరారు.ఆదివారం జూలూరుపాడు మండల కేంద్రంలో ఏఐయస్‌ఎఫ్ మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐయస్‌ఎఫ్ మండల అధ్యక్షుడు షేక్ ఖాసీం, నవీన్, సుమన్, రవి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వీధి నాటకోత్సవాలను జయప్రదం చేయండి

భద్రాచలం, డిసెంబర్ 31, మనం న్యూస్: జనవరి 2, 3తేదిలలో భద్రాచలం పట్టణంలో వీధినాటకోత్సవాలను ధూం..ధాం కార్యక్రమాలను జయప్రదం చేయాలని భద్రాచలం పట్టణ సాహితీవేత్తలు పిలుపునిచ్చారు. సిపియం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధమ మహాసభలు జనవరి 2 ,3, 4తేదిల్లో భద్రాచలం పట్టణంలో జరుగుతున్న సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కమిటి ఆధ్వర్యంలో జనవరి 2, 3తేదిల్లో సాయంత్రం 5గంటలకు భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో వీధి నాటకోత్సవాలు ధూం..ధాం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజు సాయంత్రం ఈ కార్యక్రమాలు జరుగుతాయని ఈ కార్యక్రమాల్లో మొదటిరోజు (2.1.2018) న మహకవి శ్రీ శ్రీ రచించిన ప్రతిజ్ఞ దేవేంద్ర శాంతరావులు రచించిన ''భారతమ్మ ఎక్కడ'' వీదినాటకాలు ప్రదర్శించబడతాయి. రెండవరోజు (3.1.2018)న ప్రజానాట్య మండలి రచించిన ''వీరతెలంగాణా'' రైతు సమస్యలపై ''రైతు'' వీదినాటికలు ప్రదరించబడతాయని అభ్యుదయ సామాజిక పాటలకు నృత్యాలు, ధూం..ధాం పాటలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఐ వెంకటేశ్వర్లు, పట్టణ నాయకులు స్వామి, తెలంగాణ సాహితి నుంచి డా. వీదుల రాంబాబు, పరిటాల విష్ణుమూర్తి, గాధి మాదవరెడ్డి, గ్రీన్ భద్రాద్రి నుంచి భూపతిరావు,ఆర్ ఎస్ రావు, దుర్గాచారి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా రావుల రాంరెడ్డి

చిన్నగూడూరు,డిసెంబర్ 31,మనంన్యూస్ : చిన్నగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రావుల రాంరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డా. రాం చందర్‌నాయక్ తెలిపారు.ఆదివారం స్థానిక మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్‌లోని రావుల రాంరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో ముఖ్యఅతిధిగా హాజరైన రాంచందర్‌నాయక్ మాట్లాడుతు దాశరథి జన్మించిన చిన్నగూడూరు గ్రామం నియోజకవర్గంలోనే చైతన్యవంతమైన గ్రామం అని అన్నారు.సుదీర్ఘ అనుభవం కలిగిన కాంగ్రెస్ పార్టీలో పని చేసిన కోపరేటివ్ బ్యాంకు చైర్మన్,మాజీ సర్పంచ్ రావుల రాంరెడ్డి గారిని మండల పార్టీ అధ్యక్షులు నియమిస్తున్నమని తెలిపారు.వారు కొత్త మండలాల పునఃర్విభజనలో చిన్నగూడూరు మండల సాధనకొరకు రీలే నిరాహారదీక్షలో కూర్చోని,గ్రామంలో చుట్టుపక్కల గ్రామాల వారిని,జేఏసి,కుల సంఘలను,ప్రజా సంఘాలను కలుపుకొని మండలం కొరకు ఉద్యమించి రాష్ట్ర సచివాలయం వరకు వెళ్ళి ఈ మండలాన్ని సాధించడంలో క్రియాశీలపాత్ర పోషించిన వారి సేవ ఈ మండలానికి,కాంగ్రెస్



సమావేశంలో మాట్లాడుతున్న డా. రాంచందర్‌నాయక్

పార్టీకి చాలా అవసరమన్నారు.మండల ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన గ్రామీణవైద్యుడు సుధగాని నాగేష్‌ని ఎన్ను కున్నారు,గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన మూల వెంకటరెడ్డికి మండలపార్టీ ఉపాధ్యక్షు లుగా,జయ్యారం గ్రామానికి చెందిన మారబోయిన వెంకటేశ్వర్లుకు వర్కింగ్ కమిటి అధ్యక్షురాలుగా నియమించినట్లు రాంచం దర్‌నాయక్ తెలిపారు.అనంతరం రావుల రాంరెడ్డి మాట్లాడుతు నాపై గౌరవంతో ఇచ్చిన ఈ పదవికి న్యాయంచేస్తా అని ఆయన అన్నారు.ఈ చిన్నాగూడూరు మండలం నుండే స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ తిరుబాటు ఎదుర్కోక తప్పద న్నారు.కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మోస ంచేసి తన వ్యక్తిగత స్వార్ధంకోసం తన ఆస్థులు కాపాడుకోవడంకోవడానికై అధికార టీఆర్ఎస్‌లోకి వెళ్ళారన్నారు.ఇక్కడి ప్రజలు అన్ని గ్రహిస్తు న్నారన్నారు.తగిన గుణపాటం చెప్పు తామ న్నారు.కావాలనే మా మండలాన్ని అన్నిరం గాల్లో అభివృద్ధికి దూరంగా ఉంచుతున్నారని ఆయన అన్నారు.గతంలో మా గ్రామంలోనే ఓటమి పాల య్యారు మళ్ళి చరిత్ర రిపిట్ అవుతు ంద న్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొం డం వెంకన్న,గ్రామపార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్,మండల ఎస్టి సెల్ అధ్యక్షులు గుగులోత్ సుధాకర్‌మహిలా మండలి అధ్యక్షురాలు జంపాల శోభా,రవి,ఆదాం,వెంకన్న,వినోద్,నర్సయ్య,తదితర ులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

పెద్దవంగర, డిసెంబర్ 31, మనం న్యూస్ః మండలంలోని చిన్నవంగర శివారు ఎల్‌బీ తండా సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై పవన్‌కుమార్ ఆదివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. చిన్నవంగర శివారు లొట్లబండ తండాకు చెందిన జాటోత్ సుమన్ తండ్రి రెడ్యా చిన్నవంగర శివారు మొండి కుంట నుంచి శనివారం రాత్రి ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నామని, ట్రాక్టర్‌ను సీజ్ చేసి సుమన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సంబురాలతో నూతన ఏడాదికి స్వాగతం

పెద్దవంగర, డిసెంబర్ 31, మనం న్యూస్ః మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి యువతీ యువకులు ఆదివారం సంబురాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా యువకుల చేతుల్లో కేకులే కన్పించాయి. సాంప్రదాయ నృత్యాలతో నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని మైత్రి యువజన సంఘం అధ్యక్షుడు బోగోజు సురేష్‌బాబు, తులసీ పాలకేంద్రం నిర్వాహకుడు వేణు, శ్రీ వెంకటేశ్వర యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, స్పందన యువజన సంఘం అధ్యక్షుడు వినోద్ ఆధ్వర్యంలో కేక్‌లు కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాన్విక్‌తేజ్, కృతిక్, రాజు, శ్యామ్, వంశీ, వెంకన్న, ప్రమోద్, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తలారి వర్ధంతి

మహబూబాబాద్ నెహ్రు సెంటర్, డిసెంబర్ 31, మనం న్యూస్ః మహ బూబాబాద్ సిపిఐ పట్టణ మాజీ సహయ కార్యదర్శి తలారి వేంకటేశ్వర్లు 5వ వర్ధంతిని ఆదివారం పట్టణంలోని స్థానిక వివేకనంద సెంటర్లో నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా కార్యదర్శి బి.విజయసారధి పాల్గొని మాట్లాడుతూ తలారి వెంకటేశ్వర్లు సిపిఐ పార్టీలో ముఖ్య పాత్రను పోషించారు అని తెలిపారు. ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మునిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్, సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, దాస్యం రాంమూర్తి, చింతకుంట్ల వెంకన్న, శ్రావన్, రాధమ్మ, పాల్ మంద శంకర్, శ్రీన్, విజయ్, బీమ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

టిపీటీఎఫ్ అధ్వర్యంలో డైరీ అవిష్కరణ

మహబూబాబాద్ రూరల్, మనం న్యూస్, డిసెంబర్ 31 ః తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ మండల శాఖ అధ్వర్యంలో ఆదివారం పట్టణంలో స్థానిక బాలికోన్నత పాఠశాలలో నూతన సంవత్సర డైరిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస శ్రీనివాసు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 9,10వ తరగతి విద్యార్ధులకు ఏకరూప దుస్తులు అందించాలన్నారు. వచ్చే సంవత్సరం పాఠశాలకు అనుబంధంగా పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయనట్లయితే ప్రభుత్వ పంచాయితీరాజ్ ప్రాథమిక పాఠశాలల భవిషత్తు ప్రశ్నార్ధకమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, సంఘం రాష్ట్ర కౌన్సిలర్ కవిత, ఉప్పలయ్య, సదానందం, గోవర్ధన్, వనజ, వెంకటేశ్వర్లు, అంజయ్య, విద్యాసాగర్, యాకయ్య, శ్రీనివాస్, సతీష్, రమేష్, రఫిక్, రాజేందర్, చంద్రమౌళి, ఉపేందర్,మురళి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ

మహబూబాబాద్ మనం న్యూస్, డిసెంబర్ 31 ః బాలు నాయక్ చారిటబుల్ ట్రస్టు ఇంటర్ నేషనల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఏయల్ నగర్ కాలనీలోని అనాధ పిల్లలకు నోట్ బుక్స్, పలకలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, మహాత్మగాంధీ జాతీయ శాంతి అవార్డు గ్రహీత భుక్యబాలునాయక్ మాట్లాడుతూ యాచించే చేతుల కన్నా సహయం చేసే చేతులే మిన్నగా భావించి అనాధ, బీద పిల్లలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో మా సంస్థ పని చేస్తుందన్నారు. దాతలు, ప్రభుత్వం చొరవ చూపి అన్ని విధాలుగా సహకారం అందిస్తే వారు ముందుకు సాగుతారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగ్రుతి మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి మైలా చంద్రమౌళి, ట్రస్ట బాధ్యులు వైస్ ప్రెసిడెంట్ రూపిరెడ్డి నవీన్‌రెడ్డి, బాదావత్ వసంత్, భూక్యస్వర్ణలత, భూక్యా రాంబాబునాయక్, సిరిపురం వీరన్న, ఎస్‌కె బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ నరేష్ కుమార్

ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పనితీరు భేష్ అన్న డిఎస్పీ



రికార్డులు తనిఖీ చేస్తున్న డిఎస్పీ నరేష్ కుమార్

కేసముద్రం,డిసెంబర్ 31,మనంన్యూస్ : మహబూబాబాద్ డిఎస్పీ నరేష్ కుమార్ కేసముద్రం పోలీస్ స్టేషన్‌ను ఆదివారం ఆకస్మిక తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ నరేష్ కుమార్ మాట్లాడుతూ 2017లో ఎన్ని దొంగతనాలు జరిగాయి, ఎంత సొమ్ము రికవరీ చేశారని ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డిని ప్రశ్నించగా రూ.10.43 లక్షలు విలువగల సొమ్ము దొంగతనం జరుగగా రూ. 7.42 లక్షల మేర సుమారు 71 శాతం రికవరీ చేసినట్లు తెలిపారు. గ్రామ పోలీస్ ఆఫీసర్లు తమ పరిధిలోని గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

పోలీసులు ప్రజలకు చేరువ కావాలని, పోలీసులు అంటే ప్రజలలో ఉన్న భయాన్ని పోగొట్టాలని డిఎస్పీ నరేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి నెల మండలంలో దొంగతనాలు ఎన్ని జరుగుతున్నవి, రౌడీలు , దొంగలు ఎంతమంది ఉన్నారు తనిఖీ చేసుకుని వాటి నివారణకు ఎస్ఐతో పాటు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. దాతల సహకారంతో పోలీస్ స్టేషన్ ఆవరణలో సిసి కెమెరాలు పెట్టెందుకు చర్యలు తీసుకోవాలని డిఎస్పీ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డికి తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు ,క్రీడలు నిర్వహించడంతో పాటు కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు హాజరు కానున్న నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు డిఎస్పీ నరేష్ కుమార్ తెలిపారు. పోలీస్ స్టేషన్‌తో వివిధ రికార్డులు పరిశీలించిన అనంతరం ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డితో పాటు సిబ్బందిని డిఎస్పీ నరేష్ కుమార్ ప్రశంసించారు.

సిఐని సన్మానించిన బిసి సంఘం నాయకులు



సిఐని సన్మానిస్తున్న బిసి సంఘం నాయకులు

మనం న్యూస్, మహ బూబాబాద్,డిసెంబర్ 31 ః బిసీలు అన్ని రంగాలలో ముం దుండాలని తెల ంగాణ బీసీ సంక్షేమ సంఘ ం జిల్లా అధ్యక్షులు శంతన్ రామరాజు అన్నారు ఆదివా రం మహ బూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్సైగా విధులు నిర్వహి స్తున్న కొమ్ము తిరుపతి సిఐగా ప దోన్నతి పొందిన సందర్బంగా ఆదివా రం సిఐని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శంతన్‌రామరాజు మాట్లాడుతూ దేశంలో సగానికిపైగా ఉన్న బిసీల జీవితాల్లో వెలుగులు నిండాలంటే విద్య,వైద్య రాజకీయ రిజర్వేషన్లు అందించటంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసి సంఘం నాయకులు గంగరబోయిన మల్లయ్య, కొండబత్తుల యాదగిరి, ముత్యం వెంకన్న, వెంకటరమణ, ఉపేందర్, నాసర్, సాయికిర ణ్, నీలం వెంకటేశ్వర్లు, పోన్నల యుగేందర్, బయ్యాసారంగపాణి, రామరాజు ప్రవీణ్, కొండ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణను విమర్శించే హక్కు కడియంకు లేదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతూన్న ఏపూరి

మహబూబాబాద్ రూరల్, మనం న్యూస్, డిసెంబర్31 ః ఎస్సీ వర్గీకరణై పోరాడుతున్న మంద కృష్ణను విమర్శించే నైతిక హక్కు ఉపముఖ్యమంత్రి కడి యం శ్రీహరికి లేదని ఎ మ్మార్పీస్ జిల్లా ఇంచార్జీ ఏపూరి వెంకటేశ్వరరావు హెచ్చా రించారు. ఆదివారం పట్టణ ంలోని ఓసి క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకై అఖిల పక్షంను ఢిల్లీకి తీసుకవెళ్ళి శీతాకాల పార్లమెంట్ సమావేశలలోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కలిపించాలని డిమాండ్ చేశారు. నేటి నుండి 5వ తారీఖు వరకు మంద కృష్ణ చేపట్టే ఉపవాస దీక్షలకు మద్దతుగా అన్ని గ్రామాలతో పాటు అన్ని మండల కేంద్రలలో రిలే నిరహార దీక్షలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గుళ్ళ పీరయ్య, రాష్ట్రనాయకులు అయిలయ్య, రేణుక, యాకాంతం, మండల అధ్యక్షులు పులి సోమయ్య, మీసాల సురేష్, కందిపాటి బిక్షపతి, రాఘవులు, సతీష్, యాకాంబ్రం, వెంకటేష్, గోపి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

వేంసూరు , డిసెంబర్ 31, మనం న్యూస్: నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, అష్ట ఐశ్వర్యాలను పొందాలని, అనుకున్న లక్ష్యాలన్ని చేరుకోవాలని 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు.

– మాజీ మంత్రి సంభాని... మండల ప్రజకు , అధికారులకు, పత్రికా విలేకర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు మాజీ మంత్రి వర్యులు కాంగ్రెస్ పార్టీ సంభాని చంద్ర శేఖర్ తెలుపుతూ వచ్చే ఏడాది కూడా అందరికి శుభాలు కలగాలని ఆకాంక్షించారు.

– ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి... 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సమాజంలోని అన్ని వర్గాలు సుఖసంతోషాలతో జీవించాలని ఆశా భావం వ్యక్తం చేశారు.

– మట్టా దయానంద్... మండల ప్రజకలకు, అధికారులకు, పత్రికా, మీడియా సోదరులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు దిశా కమిటి సభ్యులు మట్టా దయానంద్ తెలుపుతూ సుఖ సంతోషాలతో జీవించాలని, అష్ట ఐశ్వర్యాలు పొందాలని ఆకాంక్షించారు

– కూసంపూడి రవీంద్ర... 2017 లో ప్రజలు ఏ విధంగా సుఖశాంతులతో జీవించారో అదే విధంగా 2018 సంవత్సరంలో కూడా ప్రజలు జీవించాలని, మండల ప్రజలకు, పట్టణ ప్రజలకు, అధికారులకు,ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియాకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీజేపీ నాయకులు కూసంపూడి రవీంద్ర తెలిపారు.



– నారాయణవరపు శ్రీనివాస్... సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, మిత్రులకు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా సోదరులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు సత్తుపల్లి నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ తెలిపారు.

– తహాశీల్దార్ ప్రకాశ్‌రావు... వేంసూరు మండల ప్రజలకు, అధికారులకు, రెవిన్యూ సిబ్బందికి, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా కు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తహాశీల్దార్ ఎన్‌టి.ప్రకాశరావు తెలిపారు

– వేంసూరు ఎస్సై వెంకన్న... మండల ప్రజలకు, అధికారులకు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా సోదరులకు , మిత్రులకు , శ్రేయోభిలాషులకు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్సై వెంకన్న తెలిపారు.

నియోజక వర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి డిసెంబర్ 31 మనం న్యూస్(రూరల్);పట్టణ పరిదిలోని తెలుగుదేశం క్యాంపు కార్యాలయంలో ఆధివారం జరిగిన విలేకరుల సమావేశంలో సత్తుపల్లి శాసన సభ్యులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలువుతూ కోత్త సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో అనందంగా ఉండాలని అన్నారు అనంతరం టీటీడీ క్యాలండర్‌ను మరియు డైరీని ఆవిష్కరించి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో దోడ్డా శంకర్‌రావు,కూసంపూడి మహేష్,చాంధ్ పాషా,అద్దంకి అనీల్,దూదిపాళ్ల రాంబాబు తదితరులు పాల్గోన్నారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ



ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ నాయకులు

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ప్రజలకు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు చెందిన పలువురు ఎంపీ అభిమానులు ఆదివారం పొంగులేటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు కార్యాలయానికి రావడంతో వారికి శ్రీనివాసరెడ్డి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు లింగాల కమల్‌రాజు, బొర్రా రాజశేఖర్, పులిపాటి ప్రసాద్, చింతనిప్పు క్రిష్ణచైతన్య, కారేపల్లి ఎంపిపి పద్మావతి, కొణిజర్ల జడ్పీటీసీ సోమ్లా నాయక్, నాయకులు యన్నం కోటేశ్వరరావు, రాయల పుల్లయ్య, కోసూరి శ్రీను, పరికపల్లి శ్రీను, నర్సింహారావు తదితరులున్నారు. ఈ సందర్భంగా ఎంపీ క్యాంపు కార్యాలయంలోని సిబ్బంది ప్రతి ఒక్కరికీ స్వీట్లు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పలు కుటుంబాలను పరామర్శించిన ఎంపీ



తల్లాడ డిసెంబర్ 31 మనం న్యూస్: మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో మరియు మల్లవరం గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన కటికి లక్ష్మయ్య కుటుంబ సభ్యులను ఆదివారం ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరిమర్శించిన వారిలో మట్టా దయానంద్మల్లవరం సర్పంచ్ మేడి సీతారాములు,యర్రమల వెంకటేశ్వరరెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు,దుగ్గిదేవర వెంకట్‌లాల్,ఎర్రి నరసింహరావు,పునాటి వీరయ్య, తుమ్మలపట్టి రమేష్,దుండేటి కేశవరెడ్డి, జివిఆర్, తదితరులు పాల్గోన్నారు.